సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 26 అక్టోబర్ 2024 : పేజీలు 8

# విద్యుత్ షాక్‌తో బింగి వెంకటనారాయణ మృతి

## వెంకటనారాయణ మృతదేహానికి ఘన నివాళులర్పించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురానికి చెందిన బింగి వెంకటనారాయణ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మునిసిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ,మునిసిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి లు మృతదేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేను చెబితే చేయాల్సిందే ...

బద్వేల్ మున్సిపల్ చైర్మన్ హుకుం ....5లో

అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి

# విస్తృతంగా డ్రోన్ల వినియోగం

## సమీక్షా సమావేశంలో ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



కడప క్రైం, మేజర్‌న్యూస్ : పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుల ఫిర్యాదులకు తక్షణం స్పందించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ గంజాయి, మెడికల్ షాప్‌లలో అక్రమంగా విక్రయించే మత్తు కలిగించే మాత్రల విక్రయాలపై నిఘా ఉంచి దాడులు నిర్వహించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా నిఘా ఉంచి దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు. సమర్థవంతంగా ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు డ్రోన్లను వినియోగించాలన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం తగదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ నిబంధనల మేరకు అపార్ట్ మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, ఇతర దుకాణాలు, లాడ్జిలు, హెూటళ్లలో తప్పనిసరిగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలలో పోలీసుల విధులు, దర్యాప్తు విధానం, తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.వెంకట కుమార్, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి , కడప వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, చిన్నచౌకు సి.ఐ తేజోమూర్తి, తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు, చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు, సి.కె దిన్నె సి.ఐ శివశంకర్ నాయక్, పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం భవిష్యత్తుకు భరోసా

## టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ టిడిపిలో సభ్యత్వ నమోదు కార్యకర్తల భవిష్యత్తుకు బంగారుబాట వేస్తున్నది రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం పార్లమెంట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల భవిష్యత్తుకు ఎల్లప్పుడూ విలువ నిచ్చే టిడిపిలో సభ్యునిగా చేరడం అంటే వారి భవిష్యత్తుకు భరోసా ఏర్పాటు చేసుకోవడం అని, 26వ తేదీ నుండి సభ్యత్వ నమోదులో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలకు కూడా పాల్గొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఒకసారి టిడిపి సభ్యత్వం పొందితే వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు అధినేత చంద్రబాబు భరోసా ఉన్నట్లేనని, అందుకే పెద్ద ఎత్తున రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా ప్రతి మండలంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కార్యకర్తల కష్టనష్టాలలో ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీలో కుటుంబ సభ్యునిగా వేరే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

# ఈ రహదారికి గ్రహణం వీడేదెన్నడో?





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ మాది పేదల ప్రభుత్వం, సంక్షేమ మా ధ్యేయం, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం అంటూ ప్రభు త్వాలు ఊదరగొట్టడం తప్ప నిజంగా అలాంటి సమస్య లు ఎదురైతే ఆ సమస్యను పరిష్కరించే సత్తా ఏ ప్రభుత్వానికి లేదని, ఎక్కడ చిన్న అవకాశం దొరికినా తప్పించుకుని తిరిగేందుకే మొగ్గు చూపుతారు అనేదానికి నిదర్శనం పుల్లంపేట మండలం లోని శ్రీరాముల పేట నుండి కొత్తపల్లి అగ్రహారం వెళ్లే రహదారి పరిస్థితి చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహ దారి అత్యంత దారుణంగా తయారై ఇక్కడి ప్రజలకు నరకం చూపిస్తుంది. దాదాపు ఆరేళ్ల క్రితం ఈ రహదారి కి టెండర్లు పిలిచి, రెండేళ్ల క్రితం పనులు మొదలుపెట్టి చిన్న చిన్న సమస్యలను ఆసరాగా చూపించి రహదారి నిర్మాణాన్ని గాలికి వదిలేశారు. గతంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రహదారిని నిర్మించేందుకు పందులు మొదలుపెట్టి మరి ఎందుకనో అర్ధాంతరంగా విరమించు కున్నారు. మరి వైసీపీ ప్రభుత్వంలో లభించని మోక్షం కూటమి ప్రభుత్వంలో ఆయన లభిస్తుందా అంటే ఇటు వైపు కన్నెత్తి చూసే నాయకులు గనీ అధికారులు కానీ కనిపించడం లేదనేది స్పష్టంగా అర్థం అవుతుంది. ఎందుకంటే అసలు ప్రస్తుత నాయకులకు కూడా ఈ రహదారిని నిర్మించేందుకు ఆసక్తి కనిపించడం లేదనే మాటలు జోరుగా వినిపిస్తున్నాయి. దాదాపు రెండున్నర కిలోమీటర్ ఉన్న ఈ రహదారిలో ప్రయాణించాలంటే ప్రజలతోపాటు, మహిళలు, విద్యార్థులు రోజు నరక యాతన అనుభవిస్తున్నారు. మరి ప్రజల నరకయాతన అధికారులకు, నాయకులకు కనిపిస్తుందో లేదో తెలియదు కానీ ఈ రోడ్డుకు పట్టిన గ్రహణం మాత్రం వీడేలా కనిపించడం లేదు. మరి ప్రజల కోసమే ఏర్పడుతున్న ప్రభుత్వాలు నాయకుల అవసరాల కోసం పొలాలకు కూడా సిమెంట్ రోడ్లు వేసుకున్న చరిత్ర ఉన్న మన రాష్ట్రంలో ఎంతోమంది ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి అగ్రహారంకు రహదారి వేసేందుకు ఇప్పటికైనా ముందుకు వస్తారో లేదో వేచి చూడాలి.

### వర్షం వస్తే ప్రత్యక్ష నరకమే

శ్రీరాముల పేట నుండి కొత్తపల్లి అగ్రహారం కు వెళ్లే రహదారిలో వర్షం వచ్చిందంటే ఇక ప్రత్యక్ష నరకం కనిపిస్తుంది. రోడ్డు నిర్మించేందుకు గతంలో వేసిన కల్వర్టులు పూర్తికాక అలాగే ఉండడం, రోడ్డంతా దారుణంగా తయారు కావడం తో అసలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందాయా అని అనుమానం ఈ రహదారిని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఇక్కడ ప్రజలు అనేకమార్లు అధికారులకు నాయకులకు విన్నవించుకుంటున్న గతంలో టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్లు కొంతమేర ఆసక్తి చూపి వెనుకడుగు వేయడంతో ఈ రహదారి నిర్మాణం ముందునుంచి గొయ్యిలా తయారైంది. మరి అధికారులకు నాయకులకు ఈ రహదారి నిర్మాణం పట్ల ఆసక్తి ఉన్న లేకున్నా ఇక్కడ ప్రజలు మాత్రం ప్రత్యక్ష నరకం చూస్తూ ఏదో ఒక రోజు రహదారి పూర్తవుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. మరి నాయకులారా గ్రామ వికాసం గ్రామ స్వరాజ్యం అంటూ ఉపన్యాసాలు మాని కనీసం గ్రామాలకు వెళ్లేందుకు రహదారులైన ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని కొత్తపల్లి అగ్రహారం గ్రామస్తులు వేడుకుంటున్నారు





# అవోప ఆధ్వర్యంలో అనాధలకు ఉచిత వైద్య శిబిరం



బద్వేలు, మేజర్‌న్యూస్ : అవోపా బద్వేలు యూనిట్ వారి ఆధ్వర్యం లో పట్టణములోని శ్రీ ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో శుక్రవారం అనాధ లైనా వృద్ధ మహిళలకు పురుషులకు వికలాంగులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అవొప అధ్యక్షుడునూకల రెడ్డయ్య ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన రెక్సర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మదళ్ళపల్లి సూర్య మోహన్ వీరి ధర్మపత్ని శ్రీమతి సునీత సహాయ సహకారాలతో బద్వేలు పట్టణములోని శ్రీ ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులైనటు వంటి మహిళలకుపురుషులకు వికలాంగులకు వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించివారికిఅవసరమైనమందులను15000రూపాయల విలువ కలిగి నటువంటి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు రవికుమార్ మాట్లాడదు బద్వేలు ఆవోప యూనిట్ వారు సహకరించి నిరుపేదలైన వృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిమర్ర సుబ్రహ్మణ్యం ఆవొపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : అమర వీరుల దినోత్సవం సందర్భంగా పోలీసుశాఖ వారు ఎలెక్యూషన్, వ్యాసరచన కాంపీటీషన్ లను మండ లంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో, అన్ని యాజమాన్య హై స్కూల్స్‌లోని 9,10 వ తరగతి విద్యార్థులకు మైదుకూరులోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల నిర్వహించారు. స్కూల్ నుండి ఇద్దరు చొప్పున విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలను మైదు కూరు అర్బన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.సుబ్బారావు, ఎంఇవో పద్మలత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జి.రామమోహన్, ఉపాధ్యాయులు ఎల్. సూర్య నారాయణ రెడ్డి, సిఆర్‌పి జి. రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలి

### యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.విజయ సుశీల్ కుమార్



కడప ఎర్రముక్కుపల్లె,మేజర్‌న్యూస్: వైయస్సార్ ఆస్తులు వ్యవహారంలో దమ్ము ధైర్యం ఉంటే జగన్ చేత ప్రెస్ మీట్ పెట్టి చెప్పించాలని కుటుంబ వ్యవహా రాల్లో చిల్లర మాటలు మాట్లాడితే ఖబడ్దార్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్ష్యుడు ఎన్.విజయ సుశీల్ కుమార్ హెచ్చరించారు. ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిపై వైయస్సార్ కాంగ్రెస్ నాయకుడు పేర్ని నాని ఆకులు చవాకులు పేలుతున్నాడని నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు. అన్నా చెల్లెలు కుటుంబ ఆస్తి తగాదాలలో పేర్ని నాని తలదూర్చి వైయస్ షర్మిలారెడ్డి చులకనగా మాట్లాడటం నానికి మంచి పద్ధతి కాదన్నారు ఈ విషయంలో దమ్ము ధైర్యం ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి విలేకరులు అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెప్పి నిరూపించుకోవాలని జగన్ కు సవాల్ విసిరారు. పేర్ని నాని చిల్లరగా సినిమా డైలాగులతో షర్మిలమ్మను పోల్చడం పేర్ని నాని చిల్లరతనానికి నిదర్శనమని సుశీల్ కుమార్ అన్నారు.అక్క చెల్లెమ్మలు అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ సొంత చెల్లి మీద తల్లి మీద కేసులు ఎందుకు వేశాడో,తనపై 9 ఈడీ కేసులు,18 సిబిఐ కేసులు ఎందుకు ఉన్నాయో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

# గర్భిణీల నమోదు వందశాతం జరగాలి

### డిపిఎంయు డాక్టర్ నాగశేషిభూషన్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: గర్భిణీ స్త్రీల నమోదు వందశాతం జరగాలని జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ యూనిట్ (ఎన్ హెచ్ఎం)అధికారి డాక్టర్ ఏ.నాగశేషిభూషన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలతో సమీక్షించారు. 12 వారాల్లోనే గర్భిణీ స్త్రీల వివరాలు నమోదు చేసుకుని వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏబిహెచ్ఏ గుర్తింపు ప్రతి గర్భిణీలకు లింకు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వాతిసాయి, లక్ష్మిప్రియా, హెచ్ఇ షఫిఉన్నిషా, సిహెచ్ఓలు వెంకటరత్నం, బసయ్య, ఫకృద్దీన్, సూపర్వైజర్ అరుణాదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నివారణలో యువత పాత్ర పై వ్యాసరచన పోటీలు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని యస్.కెపియస్ఆర్ జూనియర్ కళాశాలలో పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కలసపాడు ఎస్.ఐ చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం కలసపాడు లోని ఎస్ కే పీ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో లివిద్యార్థులకు "సైబర్ క్రైమ్ నివారణలో యువత పాత్ర" వ్యాస రచన పోటీలులి నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా కళాశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందించారు, ఈ కార్యక్రమంలో సిఏఓ షేక్ హెచ్. ఎం. ఖాద్రి, ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ నాగార్జున జూనియర్ కళాశాల ఏ ఓ వెంకట్ రెడ్డి,అధ్యాపకులు సిబ్బంది, పాల్గొన్నారు.

# పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కడప క్రైం, మేజర్‌న్యూస్ : కడప నియోజకవర్గంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 19,94 591 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ




యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి ఉమామహేశ్వర్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన అధికారులకు సలహాలు సూచనలు చేశారు. హెల్త్ ఇండికేటర్స్ సచివాలయం ప్రకారం రివ్యూ నిర్వహించి 100% చేయాలని తెలిపారు. ప్రజల డెలివరీస్ ఇంప్రూవ్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, వాటిపై అవగాహన కల్పించాలని, నిరోధక టీకాల కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గణేష్ రెడ్డి, సాయి చరిత రెడ్డి,జిల్లా వైద్య సిబ్బంది ప్రసాద్, లక్ష్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమణి రెడ్డి, సూపర్వైజర్ సుభద్ర ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం




తొండూరు, మేజర్‌న్యూస్ : ఆర్టీసీ బస్సులు మరమ్మతుకు నోచుకోవడం లేదు. తరుచుగా జరుగుతున్న ప్రమాదాలకు తోడు అధికారుల నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్న సంఘటనలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అని చెబుతున్న అధికారులు ఆ మేరకు రక్షణ చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారు. డిపోల్లో బస్సులను పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అద్దె బస్సుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అద్దె బస్సుల యాజమాన్యాలతో ఒప్పందాలు ఏర్పాటు చేసుకుంటున్న అధికారులు వాటికి తనిఖీలు నిర్వహించకుండానే రూట్లలో పంపుతున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం స్థానిక తొండూరు టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఎయిర్ బస్సు ఎపి39 యూ హెసు 0115 బస్సు కండిషన్ సరిగ్గా లేక ఆగిపోయింది. ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఆగిపోతాయో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నార్ను ఇప్పటికైనా సంబంధిత అధికారులు కండిషన్ లో ఉన్న బస్సులను నడపాలని వారు కోరుతున్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికై గ్రామసభలు




తొండూరు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఇ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉడవగండ్ల గ్రామపంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించార్ను ఈ సందర్భంగా ఆమే మాట్లాడాతూ ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో సర్వే పూర్తయిన గ్రామాల్లో వివిధ భూ సమస్యలపై రైతులతో గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పంచాయతీ కార్యదర్శి రాధ మండల సర్వేయర్ రాఘవేంద్ర ఎంఆర్ఐ ఏసోబు,వీఆర్వో ప్రభాకర్,రెవెన్యూ,సచివాలయ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య | KADAPA కడప జిల్లా | ANNAMAIAH అన్నమయ్య జిల్లా | శనివారం 26 అక్టోబర్ 2024


# రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం కీలక పాత్ర

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం కీలకపాత్ర వహిస్తూ రాజధానికి రైలు మార్గం నిర్మించేందుకు ఆమోదం తెలపడం శుభపరిణామం అని, డబల్ ఇంజన్ సర్కారు వల్లే ఇది సాధ్యమైందని బిజెపి నాయకులు పోతుగుంట రమేష్‌నాయుడు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ నిన్న జరిగిన సమావేశంలో రాష్ట్ర రాజధానికి రైలు కనెక్టివిటీని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం చాలా శుభపరిణామం. కొత్త మార్గం 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు రాకపోకలు సాగించేసెమీహైస్పీడ్ కారిడార్గా నిర్మిస్తున్నట్టు వెల్లడించారు.

**అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం**

కృష్ణా నదిపై 3.2 కి.మీ.మేర రైల్వే వంతెన నిర్మాణం. రూ.2,245 కోట్లతో 57 కి.మీ.రైల్వేలైన్ నిర్మాణం.ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా.. నంబూరు వరకు కొత్త రైల్వేలైన్‌కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి వర్గానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రాజధాని అభివృద్ధికి 15వేల కోట్ల ఆర్థిక సాయం అందజేస్తున్న విషయం మనకు తెలిసిందే ఈ ప్రాంత అభివృద్ధి పట్ల బిజెపికి ఎంత చిత్తశుద్ధి ఉందో దేనిని బట్టి అర్థమవుతుందని వారు అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే కూటమి ఉంటే అభివృద్ధి జరుగుతుందని డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇది సాధ్యమని గతంలో చెప్పిన విధంగా నేడు మన రాష్ట్రం దురదగతిన అభివృద్ధివైపు పయనిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వి.వి.రమణ, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎంఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు సూర్యచంద్ర, మండల అధ్యక్షులు నవీన్ కుమార్, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యంనాయుడు, రమణా రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా సాధనకై వాల్మీకుల పాదయాత్ర ప్రారంభం




మదనపల్లె, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా వాల్మీకులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ, నామినేట్ పదవులు, స్థానిక సంస్థలలో సముచిత స్థానం లక్ష్యంగా వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు నుండి చేపట్టిన పాదయాత్రకు కర్నాటక రాష్ట్రంలోని వాల్మీకి సంఘాలు మద్దతు ప్రకటించారు. వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ ఆద్వ ర్యంలో రాయల పాడు క్రాస్ నుండి మదనపల్లె, పుంగనూరు మీదుగా బోయ కొండ గంగమ్మ ఆలయానికి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కర్ణాటక వాల్మీకి నవ సమాజ సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వెంకట్,వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా శుక్రవారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, శనివారం పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా బాబురెడ్డి, ఆదివారం బోయకొండ గంగమ్మ తల్లికి వినతిపత్రం అందజేస్తామన్నారు.వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రధాన లక్ష్యం వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ అన్నారు.వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణతో పాటు గంగమ్మ చైర్మన్, మదనపల్లె మార్కెట్ యార్డ్‌చైర్మన్, మదనపల్లె, పుంగనూరు మున్సిపల్ చైర్మన్లు, జడ్పిటిసి, ఎంపీపీ పదవులను బోయలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో కర్ణాటక వాల్మీకి నవ సమాజ సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వెంకట్,స్టేట్ కన్వీనర్ నాగరాజు, శ్రీని వాసపురం తాలూకా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంజుల, ప్రదీప్, శ్రీనివాసులు, వాల్మీకి సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, వాల్మీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయసింహ, మంజునాథ్, జగదీష్, పారేసు కృష్ణమూర్తి, నిర్మలమ్మ, సోము, రామకృష్ణ, నరసింహులు, నారాయణ, చలపతి వాల్మీకి కులబాంధవులు పాల్గొన్నారు.

## సీసినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ పావన గౌరి



కే.వి.పల్లి మేజర్ న్యూస్ సీసినల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పావన గౌరి అన్నారు.ఇటీవల వర్షాలు కురిసిన నేపథ్యంలో డాక్టర్ పావన గౌరి మండలంలోని గ్యారంపల్లి పరిధిలోని తువ్వపల్లి మహల్ రాజుపల్లి లలో కాలానుగున వ్యాధులపై డాక్టర్ పర్యవేక్షణలో హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ సబ్ యూనిట్ ముజీబ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల వర్షాలు కురవడం వల్ల వాతావరణంలో మార్పులు వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకా శం ఉన్నందున ప్రజలు త్రాగునీటిని కాచి చల్లార్చి త్రాగాలని, చేతుల పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వర్షపు నీరు ఇళ్ల పరిసరాలలో నిల్వ లేకుండా చూసుకోవాలి అన్నారు. ఇలాంటి నిల్వ నీటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెంది జ్వరాల ప్రాబల్యం పెరిగే అవకాశం ఉందన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినరాదని, సద్ది అన్నం కూరలు మరుసటి రోజు తినరాదని సూచించారు. ఎప్పటికప్పుడు వేడి అన్నం తినాలని సూచించారు. ఓవర్‌హెడ్ ట్యాంక్‌లలో క్లోరినేషన్ పంచాయతీ వారి సహాయంతో చేయించిన నీటినే త్రాగాలని తెలిపారు. నీళ్ళ విరోచనాలకు అన్ని గ్రామాల్లో ఆశాకార్యకర్త లు, అంగన్వాడీ కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్.పాకెట్స్ నిల్వ ఉంచామని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, మలేరియా సబ్‌యూనిట్ ముజీబ్, పి.హెచ్.ఎన్. రెడ్డెమ్మ పర్యవేక్షకులు శ్యామల, ఎమ్.ఎల్.హెచ్.పి హేమలత, సరిత ఏఎన్ఎమ్‌లు రజని, నాగరాజమ్మ, సుమలత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామాలయం ప్రారంభోత్సవం



రామసముద్రం, మేజర్ న్యూస్ : తంసానిపల్లెలో శుక్రవారం శ్రీరామాలయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల పిలుపు మేరకు ప్రత్యేక ఆహ్వానితులుగా నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య విచ్చేయగా,మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్ గౌడ్,చంద్రారెడ్డి అమరప్ప హాజరయ్యారు. ఇందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ శ్రీరామాలయాన్ని అద్భుతంగా నిర్మించారని తెలిపారు. శ్రీరాముడు చూపిన ధర్మమార్గం మానవాళికి ముక్తి మార్గమన్నారు. ఆయన పాలన నేటి పాలకులకు ఆదర్శమన్నారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి ప్రత్యేక చొ ని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసైనికుడు హరిని పరామర్శించిన యల్లటూరు



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ రాజంపేట నియోజకవర్గం ఊటుకూరు పంచాయతీ చెందిన జనసేనపార్టీ సర్పంచ్‌గా గతంలో పోటీ చేసిన నంద్యాల హరికి కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలికి పెద్ద గాయమైన సంగతి తెలుసుకొన్న రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండు నేనున్నానని భరోసా ఇచ్చారు. జనసైనికులకి ఏ అవసరము వచ్చిన నేనున్నానన్నారు. కార్యక్రమంలో ఊటుకూరుపంచాయతీ నాయకులు పెడకాల సుధాకర్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పివిఆర్‌కుమార్, జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, నారదాసు రామచంద్ర పాల్గొన్నారు.

## స్కూటర్‌ని ఢీ కొన్న లారీ

### కాలు కోల్పోయిన సత్య షోరూం మేనేజర్



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ రాజంపేట మండలం ఊటుకూరు గ్రామం మలుపు వద్ద శుక్రవారం ఉదయం తిరుపతి నుంచి బళ్ళారి వెళ్ళుతున్న లారీ పక్కకి ఆపి ఉన్న స్కూటర్‌ని ఢీ కొన్న ఘటనలో రాజంపేట సత్య షోరూంలో మేనేజర్ అయ్యవారిపల్లికి చెందిన తుర్రా విక్రమ్(25) తీవ్రంగా గాయపడ్డాడు. ఎడమకాలు నుజ్జునుజ్జు కావడంతో చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. రాజంపేట మన్నూరు పోలీసులు అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు చోటు హర్షణీయం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణులకు అన్ని దేవాలయాల్లో పాలక మండలి సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా తీర్మానం చేయటం మంచి శుభపరిణామమని రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మంగళ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు ఇప్పటికే రూ.25 వేలు ప్రకటించి నందుకు హర్షం వ్యక్తం చేస్తూ వాయిద్య కళాకారులకు,వృత్తిదారులకు,ఉద్యోగ భద్రత,గత వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన నాయి బ్రాహ్మణులకు చెందిన అన్ని జీవోలను మళ్లీ అమలులోకి తెచ్చే విధంగా కృషి చేస్తుందన్నారు.కార్పొరేట్ సంస్థల స్థాయిలో సెలూన్ షాపులు ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందించనున్నదని తెలిపారు. పోలీస్‌బార్బర్ నియామకం కోసం ఇచ్చిన జీవో నెంబర్ 26ను అమలుతో పాటు నాయి బ్రాహ్మణు లకు ఎప్పుడు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## విశ్వం కళాశాలలో ఎం.సీ.ఏ కోర్స్ ప్రారంభం

కురబలకోట,మేజర్ న్యూస్ : 2024-25 విద్యా సంవత్సరానికి గాను అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో 120 ఇన్ టేకుతో ఎం.సీ.ఏ మొదటి సంవత్సరం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నత ప్రమాణాలతో కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా అన్ని సౌకర్యాలను ఇస్తున్నట్లు కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కళాశాలలో ఎం.సీ.ఏ ఆటాణామస్ స్థాయిలో మొదటి బ్యాచుకి అత్యంత ఉన్నత సౌకర్యాలు కల్పించి తద్వారా ఉత్తమ ఫలితాలు ఇస్తామని చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డుల పంట

### - బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న డాక్టర్ సి.యువరాజ్



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు అవార్డుల పంట పడింది. కళాశాల ప్రిన్సిపాల్ రాష్ట్రస్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్ టిఈ - 2024) అవార్డులు ప్రదానం చేశారు.బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును కర్నూలులోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో జె.ఎన్.టి.యు అనంతపురం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో బి.టెక్ ఈఈఈ చదివిన కాగితి భార్గవికి బెస్ట్ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థి-2023 అవార్డు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదివిన కార్తీక్ కోవిలకు బెస్ట్ స్టూడెంట్ ఇన్నోవేటర్-2023 రాష్ట్ర అవార్డులు అందుకున్నారు. ఈ సంవత్సరానికి 3అవార్డులను దక్కించుకోవడం ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, అధ్యాపకులు విద్యార్థులు అవార్డులు అందుకున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కాగితి భార్గవి కార్తీక్ కోవిలను అభినందించారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పలు పోలీసుస్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు, పోలీసు హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ పోలీసులకు పర్యావరణ పరిరక్షణలో పోలీసులకు సవాళ్లు అనే అంశంపై వ్యాసరచన, వకృత్వ పోటీలను ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పోలీసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యాచరచన/వకృత్వ పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) వి.జే.రామకృష్ణ , ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు,బి.ఎస్.పద్మావతి, రాజా, ఎన్. హరీ పుల్లాఖాన్, సజ్జధ్, ఆర్ఎస్ఐలు, అమరనాథ్‌రెడ్డి, జి.రవి, అల్లాఉద్దీన్, జే.హజరతయ్య, సివిల్, ఏఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ పద్మ లలిత సేవలు మరువలేనివి




రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. పద్మ లలిత తమ సంస్థలో 25 సంవత్సరాల సుదీర్ఘ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసు కున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని ఈఈఈ విభాగం బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది విద్యార్థులు ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, చాన్సలర్ డాక్టర్ సి. గంగిరెడ్డి, ప్రోచాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి, వైస్-చైర్మన్ సి. యెల్లా రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎమ్. వి. నారాయణ ఆమె చేసిన కృషిని ప్రశంసిస్తూ, సంస్థకు బోధనా సమాజానికి ఆమె అందించిన కీలకమైన సేవలను గుర్తించి అభినందించారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు నేడు శ్రీకారం

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం 11 గంటలకు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సభ్యత్వం తీసుకో నున్నారని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ తెలిపారు. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కార్యాలయా ల్లో ఎమ్మెల్యేలు పార్టీ సభ్యత్వం తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర పార్టీ అధిష్టానం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు నియోజక వర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లి, మదనపల్లె రూరల్, మదనపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసం వద్ద, తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో 11 గంటలకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా నికి శ్రీకారం చుడుతున్నట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ప్రతి పసుపు సైనికుడికి ఎంతో అవసరమన్నారు. కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో తరలి వచ్చి సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు బోయనపల్లి జడ్పీ విద్యార్థుల ఎంపిక



రాజంపేట ,మేజర్ న్యూస్‌బీ రాజంపేట మండలం కొత్త బోయినపల్లి గ్రామం ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర స్థాయి కబ్బడి,కోకో పోటీలకు ఎంపికైన బాల బాలికలకు ప్రధానోపాధ్యాయురాలు భారతి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పి.డి.యం. ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో మంచి విద్యతో పాటు దేహదారుడ్యాన్ని, ఉల్లాసాన్ని పెంపొందించే క్రీడల్లో బాలికల కోకోలో 7 వతరగతికి చెందిన హర్షియా,బాలుర కోకోలో 9వ తరగతికి చెందిన ఉదయ్ కిరణ్, బాలికల కబడ్డీలో తొమ్మిదో తరగతికి చెందిన ప్రణతి మండల,జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శివయ్య, ఎస్వీ.రామరాజు, యస్.శారదా,డి.శ్రీలత, పి.జనార్దన్,దండు సుబ్బారెడ్డి, యస్.వి. రామరాజు, యన్.అమరావతి, ఏ. శివ ప్రసాద్,యస్.ప్రభాకర్ రావు, యం.చెన్న కేశవులు పి.విజయ బాస్కర్,బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారిలు అభినందించారు.

# ఇంజనీరింగ్ అనంతరం అవకాశాలపై సెమినార్

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కెరీర్ ఆపర్చునిటీస్ ఆఫ్టర్ ఇంజనీరింగుపైన మోటివేషన్ సెమినార్ నిర్వహించారు.జితేంద్ర తివారి గారు లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థు లకు కెరీరులో ఎలా ముందుకెళ్లాలో వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్.ఎస్. రామలింగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ఎన్నో సెమినార్లలో పాల్గొని ఇక్కడ చెప్పే అనేక విషయాలను విని కెరీరును ఎలా మలుచుకోవాలని తెలుసుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని కెరీర్‌ను అద్భుతంగా మలుచుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు, వివిధవిభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఇద్దరు తమిళ కూలీలు అరెస్ట్

### ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం



సిద్ధవటం,మేజర్ న్యూస్ సిద్ధవటం రేంజ్ పరిధిలోని మద్దూరు బీట్ నందు అనుమానస్పద ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహిస్తుండగా రాబడిన సమాచారం మేరకు మద్దూరు బీట్ నందు శుక్రవారం తెల్లవారుజామున 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం తెల్ల వారు జామున కొండూరు బీట్ నీలసరి కోన ప్రాంతాలలో కొంతమంది ఎర్రచందనం దుంగలు మోస్తూ కనపడ్డారని, వెంటనే మా సిబ్బంది మేము వారిని చుట్టుముట్టగా,ఇద్దరు తమిళ కూలీలను అదుపులోకి తీసుకున్నామని 8 మంది పారిపోయారని పట్టుబడ్డ ముద్దాయిలు,రంగస్వామి, భూపాలన్‌గా గుర్తించామని, ఇరువురిని విచారించగా పారిపోయిన ముద్దాయిలలో ఒక వ్యక్తి ఉమ్మడి కడప జిల్లా చాపాడు మండలానికి చెందిన జాకీర్ అనే ముద్దాయి ఉన్నట్లు తెలిపారని, సమస్యాత్మక ప్రదేశాలలో ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుపడ్డ ఎర్రచందనం లక్ష 58 వేల, 85, రూపాయలు విలువ ఉంటుందని, 569 కేజీలు గుర్తించి అటవీ శాఖ కార్యాలయం తరలించినట్టు, ముద్దాయిలను వైద్య పరీక్షలు చేయించి తిరుపతి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సురేష్ ఎఫ్ బి ఓ లు, విశ్వనాధ్ రెడ్డి,దీపిక అతివిశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీఎండీసీ యండిని కలిసిన రేకులకుంట వెంకటేష్

ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ ఏపీఎండీసీ సంస్థ నందు పని చేస్తున్న కార్మిక సమస్యలను రెండురోజుల్లో రివ్యూ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఏపీఎండీసీ యండి విజయవాడ డియంజి ఆఫీస్ నందు ఏపీ ఎండీసీ యండిని కార్మిక సమస్యలపైన ఏపీఎండీసీ అవుట్ సోర్సింగ్ ట్రైనీ కార్మిక పోరాట యూనియన్ జనరల్ సెక్రటరీ రేకులకుంట వెంకటేష్ కలసి చర్చించడం జరిగినది. ఈ సమావేశంలో దసరా పండుగ సందర్భంగా కార్మికులకు ఇస్తున్న యూనిఫామ్ అమౌంట్‌ను ఇంతవరకు ఇవ్వలేదని తెలుపగా, యూనిఫామ్ అమౌంట్ నాలుగు కోట్ల రూపాయలు అవుతుంది అని, కనుక రెండు రోజుల్లో యూనిఫామ్ అమౌంట్ పైన రివ్యూ చేసి నాయ్యం చేస్తామని తెలిపారు. దీపావళి లోపు ప్రాఫిట్ షేర్ అమౌంట్ ఇవ్వాలని, అగ్రిమెంట్ ఉందని ఇంతవరకు ఫైల్ పెట్టలేదని తెలుపగా, ప్రాఫిట్ షేర్ అమౌంట్ ఇస్తామని అన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయలు డెత్ ఇన్సూరెన్స్ ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసారని తెలుపగా విచారణ జరిపి న్యాయం చేస్తామని తెలిపారు. చనిపోయిన అవుట్ సోర్సింగ్ కార్మిక కుటుంబాలకు ఇంతవరకు గ్రాట్యూటీ అమౌంట్ చెల్లించలేదని తెలుపగా, చట్ట ప్రకారం ఇస్తామని అన్నారు. 5.25 లక్షల రూపాయల పెండింగ్ మెడికల్ బిల్స్ చెల్లించలేదని వెంటనే న్యాయం చేయాలని కోరగా రివ్యూ చేసి ప్రతి ఒకరికీ న్యాయం చేస్తామని తెలిపారు. మెటర్నిటీ సెలవు పై వెళ్లిన రాణి అను ఉద్యోగికి చట్ట ప్రకారం మెటర్నిటీ సెలవుకు అమౌంట్ చెల్లించలేదని తెలుపగా చట్ట ప్రకారం న్యాయం చేస్తామని అన్నారు. దొంగతనాన్ని పట్టించిన ముగ్గురు అవుట్ సోర్సింగ్ కార్మికులకు బహుమతి ఇవ్వకుండా ఉద్యోగం నుంచి తొలగించి పోలీస్ ఎంక్వయిరీ వేసి వీరు నిర్దోషులు అని తేలిని తరువాత ఉద్యోగం లోకి ఫ్రెషగా పెట్టుకోవడం అన్యాయం అని వీరికి ఆరు నెలల పది రోజు ల కాలానికి జీతం కట్టించాలని కోరగా విచారణ జరిపి న్యాయం చేస్తా మని చెప్పారు. పెటర్నిటీ సెలవు పైన వెళ్లిన బండారు భాస్కర్ అను ఉద్యోగికి జీతం కట్టించకుండా ఈయల్ సెలవులు కట్ చేయడం చట్ట వ్యతిరేకం అని తెలుపగా విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మధ్యం సేవించిన నలుగురు అవుట్ సోర్సింగ్ కార్మికులను మొదట తప్పుగా క్షమించి ఉద్యోగం లోనికి తీసుకోవాలని కోరగా పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. అవుట్ సోర్సింగ్ నందు రిటైర్మెంట్ అయిన నలుగురు కార్మికులకు గ్రాట్యూటీ అమౌంట్ చెల్లించాలని కోరగా చట్ట ప్రకారం ఇస్తామని అన్నారు. పై తెలిపిన కార్మిక సమస్యలను రెండు రోజుల్లో రివ్యూ చేసి న్యాయం చేస్తామని తెలిపారు ఈ సమావేశం లో పోరాట యూనియన్ నాయకులు పి. ఈశ్వరయ్య, వి. రామాంజినేయులు పాల్గొన్నారు.



# ఎస్ఎంఎస్ కంపెనీ లోని కార్మికులు సిబ్బంది కోసం ఉచిత మెగా వైద్యశిబిరం

### కార్మికుల ఆరోగ్యమే కంపెనీ లక్ష్యం..కంపెనీ సీవివో ఖలీల్ సౌధాగర్



వేముల,మేజర్‌న్యూస్: ఎస్ఎంఎస్ కంపెనీ లోని కార్మికులు, సిబ్బంది ఆరోగ్యమే కంపెనీ లక్ష్యం అని ఎస్ఎంఎస్ కంపెనీ సీవివో మాజీ ఏఎస్పీ ఖలీల్ సౌధాగర్ అన్నారు.శుక్రవారం వేముల మండలంలోని స్థానిక తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యుసిఐఎల్ పరిదిలో ఉన్న ఎస్ఎంఎస్ కంపెనీ న్యూ కాలనీ వద్ద ఎస్ఎంఎస్ కంపెనీలో పని చేస్తున్నటువంటి కార్మికులు, సిబ్బంది కోసం కంపెనీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా వైద్యశిబిరం ను ఎస్ఎంఎస్ కంపెనీ సీవివో మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌధాగర్ ప్రారంభించారు. కంపెనీలో మొత్తం 2000 మంది పనిచేస్తున్నారని మొదటి రోజు అనగా శుక్రవారం 600 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని ఎస్ఎంఎస్ కంపెనీ సీవివో మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌధాగర్ అన్నారు.మిగిలిన 1400 మందికి శనివారం వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్య పరీక్షలు చేపించుకున్న వారందరికీ వైద్యుల సమక్షంలో తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని, అలాగే అవసరమైన మందులు కూడా ఉచితంగా అందించామని తెలిపారు. 10 మంది వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులతో ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. ఎస్ఎంఎస్ కంపెనీ కార్మికులు సిబ్బంది సంక్షేమం కోసం పాటుపడుతుందని,అలాగే వారికి వారి కుటుంబం వైద్య ఖర్చులు కూడా కంపెనీ భరిస్తుందన్నారు.కార్మికుల ఆరోగ్యమే కంపెనీ లక్ష్యం అని కంపెనీ సీవివో ఖలీల్ సౌధాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా కార్మికులకు బీపీ షుగర్ తో పాటు అన్ని రకాల జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికులు కూడా తప్పనిసరిగా తమ ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రక్తపరీక్షలు ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.కార్మికుల కోసం అనేక మంచి కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు,సిబ్బంది చౌదరి,రామకృష్ణ,పవన్,సురేష్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు



వేంపల్లె మేజర్ న్యూస్: రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని వరి పైరు కోసిన రైతులు తమ ధాన్యాన్ని బయట మార్కెట్లో తక్కువ ధరకు అడిగితే.. మినిమం సపోర్ట్ ప్రైస్ (ఎఎస్పి)కింద త్వరలో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులను సూచించారు. అనంతరం ఇడుపులపాయలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, ఎరువుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధికారి రాజేంద్ర ప్రసాద్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# యామవరంలో మినుము పంటల పరిశీలన

### తెగుళ్లపై సలహాలు, సూచనలు

ముదునూరు మేజర్ న్యూస్: ముదునూరు మండలంలోని యామవరం గ్రామంలో రైతులు సాగు చేసిన మినుము పంటలను ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలను అందించారు. రసం పీల్చే పురుగుల ఉధృతిని అరికట్టడానికి రైతులు ముందు జాగ్రత్తగా విత్తన శుద్ధి, తదితర మెలకువలను పాటించాలన్నారు. అలాగే పల్లాకు తెగులు తట్టుకునే రకాలను రైతులు సాగు చేసుకుంటే ఉత్తమమని ఆయన సూచించారు. పంటలను సాగు చేసిన రైతులు , వ్యవసాయ అధికారులు అందించిన మెలకువలు, సూచనలను పాటించి పంట దిగుబడులను సాధించాలని కోరారు.



# రైతుల వ్యవసాయ పొలాలలో ట్రాన్స్ఫార్మర్లు 6 అడుగులలో అమర్చాలి

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని అన్ని గ్రామాల రైతులందరికీ విద్యుత్ శాఖ వారు రైతులు వ్యవసాయ పొలాలలో అమర్చిన ట్రాన్స్ఫార్మర్ల దిమ్మె భూమి నుండి నాలుగు అడుగుల ఎత్తు లోపలనే ఉండటం గమనించడమైనది. డిపార్ట్మెంట్ నియమ నిబంధనలను అనుసరించి ట్రాన్స్ఫార్మర్ల భూమి నుండి దిమ్మె ఐదున్నర నుండి ఆరడుగులు ఎత్తులో ఉండవలెను. లేనియెడల జంతువులకు కానీ, మనుషులకు గాని విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ దిమ్మె ఐదున్నర అడుగుల నుండి ఆరడుగలు భూమి నుండి ఎత్తులో ఉండునట్లుగా జాగ్రత్తలుపాటించాలని అన్నారు. కావున వ్యవసాయ విద్యుత్ వినియోగ దారులందరూ అందరూ ఈ నియమ నిబంధనలు పాటించాలని అలా చేయని యెడల విద్యుత్ అధికారులు వారిపై తగు చర్యలు తీసుకుంటారని విద్యుత్ ఏఈ, మాల సంజీవులు రైతులకు తెలిపారు.

# ఉల్లి పంట పండించే రైతులకు అవగాహన సదస్సు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : శుక్రవారం పెండ్లిమర్రి మండలంలోని బాలయ్య గారి పల్లి ,గుర్రాల చిం తల పల్లి గ్రామాల ఉల్లి పండించే రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వర రావు సమావేశం అయ్యారు. ఉల్లి పండించే వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఉల్లి పంట సాగులో అధిక దిగుడులు కొరకై ఆచరించిన పద్ధతులను క్లుప్తంగా వివరించారు. ఇందులో ఉల్లి సాగు చేసే క్రమంలో విత్తన శుద్ధి తప్పనిసరి అని అదేవిధంగా బోదే లు ద్వారా విత్తనాలు నాటుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించడానికి మరియు ఉల్లి గడ్డలు నాణ్యత మరి సైజు అనుకున్న రీతిలో వచ్చే విధంగా ఉంటుందని రైతులుకు అవగాహన కల్పించారు ప్రస్తుత పరిస్థితులలో ఒక ఎకరానికి సుమారు 70 నుంచి 80 క్వింటాలు ఉల్లి పండించామని అదేవిధంగా క్వింటాలుకు 3000 రూపాయలు చొప్పున అమ్ముతున్నామని ఉల్లి పండించే రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మరియు స్థానిక రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# నేను చెబితే. చేయాల్సిందే ..?

### బద్వేల్ మున్సిపల్ చైర్మన్ హుకుం..

### పరిధిలోకి రాదంటున్నా అధికారిపై దుర్భాషలాడిన మున్సిపల్ చైర్మన్

బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేలు మున్సిపల్ కార్యాలయములో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అసభ్యకర వ్యాఖ్యలు దూర్భాషలతో చిందులు వేశారని విశ్వనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే చైర్మన్ సంబంధించిన వ్యక్తికి మరణ ధృవీకరణ పత్రం మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యం వహించాడని అధికారిని మున్సిపల్ కమిషనర్ సమక్షంలోనే పేపర్లో రాయలేని విధంగా బండ బూతులు తిట్టడం పట్ల మున్సిపల్ అధికారుల విస్మయానికి గురయ్యారు. ఆ ధ్రువీకరణ పత్రం నా పరిధిలోకి రాదంటూ ఆ ఉద్యోగి వివరణ ఇస్తున్నప్పటికీ అవన్నీ నాకు తెలియదు నేను చెప్పితే అది ఏ పనైనా చేయాల్సిందే లేకుంటే మీరు ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించడంతోపాటు దుర్భాషలాడాడని పలువురు చర్చించుకుంటున్నారు. చైర్మన్ ఆ విధంగా సహా ఉద్యోగుల అందరిముందు ఉద్యోగిపై చైర్మన్ ఇష్టానుసారంగా అసభ్యకర వాక్యాలు చేస్తున్న మునిసిపల్ కమిషనర్ అడ్డు చెప్పలేదని నిమ్మకుండా చూస్తూ ఉండిపోయారని తెలిసింది. నా మనషులు వస్తే పనులు చేయరా అంటూ అధికారిపై తిట్ల పురాణం చైర్మన్ మున్సిపల్ సిబ్బంది మధ్య తీవ్ర వాగిద్వాదం జరగడంతో మున్సిపల్ కమిషనర్ చైర్మన్‌కి ఓ అధికారికి సర్ది చెప్పినట్లు విశ్వాసనీయ సమాచారం. నా పరిధిలోకి రాదు అంటునా చైర్మన్ ఉద్యోగిని దుర్భాషలవడం పట్ల పలువురు మున్సిపల్ సిబ్బంది మండిపడినట్లు తెలుస్తోంది.

# వీరమరణం పొందిన జవాన్ కుటుంబానికి న్యాయం చేయాలి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండలంలోని పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన జవాన్ కొడవటికంటి రాజేష్ ఇటివల ఛత్తీస్‌గఢ్ మిజాపూర్ ఇండో టిబెటన్ బార్డర్ లో వీరమరణం పొందారు. వారి కుటుంబాన్ని శుక్రవారం ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ కలిసి పరామర్శించి,జవాన్ రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు తో మాట్లాడిన తర్వాత వారు చెప్పిన విషయాలు విన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందవలసిన గౌరవ మర్యాదలు బెనిఫిట్స్ అందలేదని వారు విన్నవించడంతో సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు ఈ వివరాలను ఫోన్ ద్వారా తెలియజేశారు. నవంబర్ 4వ తేదీన కడప జిల్లా పర్యటనలో భాగంగా మందకృష్ణ మాదిగ ఈ విషయాలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి అధికారులతో చర్చించడమే కాకుండా ఆందోళన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.వీర జవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చుక బాబు మాదిగ,ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాథ్, ఈ ఎఫ్ జిల్లా నాయకులు యంబడి ఈశ్వరయ్య మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు జయరాం మాదిగ, సంజీవ్ మాదిగ,చెన్నయ్య మాదిగ, జయచంద్ర మాదిగ, నారాయణ మాదిగ, కైపు భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జీవన్ మాదిగ,పి ఓబన్న మాదిగ, పవన్ కళ్యాణ్ మాదిగ, బ్రహ్మంగారి మఠం మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ రావు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జగజీవన్ రావు మాదిగ, సురేంద్ర మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు గురురత్నం కిషోర్ ప్రభాకర్ రావు వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌టిపిపి ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

**భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి**
**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వినతి**



కడప సిటి, మేజర్‌న్యూస్: రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు లో ఖాళీ ఉద్యోగాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్న శివయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్‌లు కోరారు. శుక్రవారం మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టి పిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 98లో ఉన్నా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వ కుండా కాలయాపన చేస్తున్నారన్నారు గత ప్రభుత్వంలో అక్రమంగా జీవో ఇచ్చి దొడ్డి దారిన 39 ని ఆర్ టి పి పి కి బదిలి చేసినట్లు చెప్పి ఉద్యోగాలు కట్టబెట్టారు 39 మంది బదిలికి ముందు ఏ శాఖలో పనిచేశారు ఎప్పుడు ఉద్యోగంలో ఏ ప్రాతిప దికన చేరారు అన్ని వివరాలు గుట్టు చప్పుడు కాకుం డా దాచిందన్నారు వాటిపై విచారణ చేయాలని కోరారు ఆర్ టి పి పి లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ (జెపిఎ)లు 300 పైగా ఖాళీలు ఉన్నా నోటిఫి కేషన్ ఇవ్వలేదన్నారు 2011నుండి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు కొంతమందిని కాంట్రాక్టు ఉద్యోగు లుగా చేర్చుకొని చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నారని ఇంకా అనేకమంది భూ నిర్వాసితులు ఎటు వంటి ఉద్యోగం ఉపాధి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు భూములు కోల్లు పోయి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాల చుట్టూ కోట్ల చెట్లు అధికారుల చుట్టూ తిరిగి జీవితం కాలమే వృధా అవు తున్న ప్రభుత్వాలు స్పందించ కపోవడం బాధాకర మన్నారు భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భూ నిర్వాసితులు ఉన్నారు

# పలు పనులను పరిశీలించిన కడప కమీషనర్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : మార్నింగ్ విసిట్‌లో భాగంగా శుక్రవారం కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి మున్సిపల్ స్టేడియం, జువెనైల్ హోమ్, మరియు సైన్స్ మ్యూజియం ప్రాంతాలను ఇంజినీరింగ్ మరియు శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఇంజినీరింగ్ విభాగ పనులను పరిశీలిస్తూ, వచ్చే నెలలో నిర్వహించబడే ఆర్మీ ర్యాలీ రిక్రూట్మెంట్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని పనులను క్రమం తప్పకుండా నిర్లక్ష్యం లేకుండా కేటాయించిన సమయానికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జువెనైల్ హోమ్ వద్ద పర్యటించిన కమిషనర్ గారు పెయింటింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాల్సిందిగా సూచించారు. అలాగే, ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులను చేయించాలని, వంటశాల లో ఫ్లోరింగ్ మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తరువాత, సైన్స్ మ్యూజియం పరిశీలనలో కమిషనర్ గారు అక్కడి ఇంజినీరింగ్ మరియు శానిటేషన్ విభాగాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి ఎల్ నరసింహ, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగసుబ్బయ్య, స్కూల్ సూపర్వైజర్, జోనల్ హోమ్ సూపర్డెంట్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేకహోదా, స్టీల్ ప్లాంట్ ఊసేలేదు

**గత ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం**
**ఎంపిలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడం శోచనీయం**
**కాంగ్రెస్ ఇంఛార్జి ధృవకుమార్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్ : రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా అమలు, కడప స్టీల్ ప్లాంట్ పై ఊసే లేదని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సందర్భంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకహోదాతో పాటు ఇతర హామీలు ప్రకటించిందన్నారు. అయితే దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయని, దీంతో విభజన హామీలు, ప్రత్యేకహోదాను నీరుగార్చాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై మొదటి సంతకం చేస్తానని రాహుల్ గాంధీ అనేక సార్లు చెప్పారన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేంద్రానికి గులాంగిరి చేసిందని, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. అలాగే ప్రస్తుత ఏపి సిఎం చంద్రబాబు ప్రత్యేకహోదా గురించి మాట్లాడక పోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం కేంద్రంతో జత కలిసిన కూటమి ప్రభుత్వానికి మంచి అవకాశమని, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేకహోదాపై కృషి చేయాలన్నారు. దీనిపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకహోదా అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. లేకుంటే ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిలు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా కడప ఎంపీ ప్రత్యేకహోదా గురించి అడిగిందే లేదని, ప్రశ్నించే లేదన్నారు. అదే వైఎస్ షర్మిలారెడ్డి ఎంపిగా గెలిచింటే పార్లమెంటులో ప్రత్యేకహోదాపై ప్రశ్నించే వారని, పోరాటం చేసి నిలదీసేవారన్నారు.

# మొట్టమొదటి యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మృతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ మొట్టమొదటి చైర్మన్ హను మనగుత్తి ముసలయ్య(70) అనారోగ్యంతో కడపలో శుక్రవారం ఉదయం మరణించాడు. ఆయన 2013 నుంచి 2018 వరకు యర్ర గుంట్ల చైర్మన్‌గా ఉన్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నాయకులు దేవగుడి శివ నారాయణ రెడ్డి మేకల హరి ఓబుల్ రెడ్డి, అంత్యక్రియలు కడపలో నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు.

# అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవు

**ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



కడప క్రైం, మేజర్‌న్యూస్ : అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా డయల్ 100 గాని, స్థానిక పోలీసు స్టేషన్ లో గాని సమాచారం అందించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్ర మంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేస ుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 100 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు.

# శనగలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

**కెవికె సమన్వయకర్త వీరయ్య**




చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : శనగలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు ఊటుకురు కెవికె సమన్వయకర్త డాక్టర్ వీర య్య,శుక్రవారం నాడు బయోటెక్ కిసాన్ హబ్లొ భాగంగా రైతులకు ఎస్పీ ఇ జి -776 ఆనే శనగరకం విత్తనాల తో పాటు వాటి కావా ల్సిన విత్తన శుద్ధి మందులు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం విత్తనం ప్రస్తుతం విత్తుకోవడానికి అనుకూలమైనదని, ఎండు తెగుళ్లను తట్టుకుంటుందని, విత్తిన నాటి నుంచి 95 నుంచి 105 రోజుల్లోపు పంట చేతికి వస్తుందని, వర్షాధారం కింద ఎకరాకు ఏడు నుంచి తొమ్మిది క్వింటాళ్లు, ఒకటి రెండు నీటి తడులతొ 10 నుంచి 12 కుంటాల దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు, అనంతరం దుక్కిలో వేయాల్సిన ఎరువులు సస్యరక్షణ చర్యల పై రైతులకు క్లుప్తంగా వివరించారు ఈ కార్య క్రమంలో శాస్త్ర వేత్తలు డాక్టర్ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

**సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య**

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల అర్బన్ పరిధిలోని యరగుడిపల్లె లో ఫ్రైడే - డ్రైడే సందర్బంగా ఇంటింటా ఫీవర్ సర్వే, మరియు లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబెట్ పిచికారీ చేసి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలని, పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో అరోగ్య కార్యకర్త నాగమణి, ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.



# పరిహారం లేదు ఆన్లైన్ లేదు

## ఉద్దిమడుగు మునక ప్రాంత ప్రజలకు పరిహారం ఎక్కడ?




సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మందపల్లి రెవిన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం ఉదయం పెద్దపల్లి గ్రామపంచాయతీ సచివాలయం నందు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ సందర్భంగా పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్ర చిన్నక్క మాట్లాడుతూ మందపల్లె గ్రామ పొలాలు ఇటీవల ఉద్దిమడుగు మునగ ప్రాంతానికి పోవడంతో గతంలో పరిహారం వచ్చిన వారి భూములతో పాటు పరిహారం రాని మరికొందరి భూములు కూడా ఆన్లైన్ నుండి తొలగించడం జరిగిందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మందపల్లి గ్రామ రైతులు ఈ సమస్యను ఎమ్మార్వో దృష్టికి తీసుకురావడంతో తాసిల్దారు త్వరగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఇందుకు మందపల్లి రైతులు మాట్లాడుతూ మా భూములు త్వరగా ఆన్లైన్ చేయవలసిందిగా తాహసిల్దారు ని కోరామని, మాకు ఉద్దిమడుగు ప్రాజెక్టు కింద ఎటువంటి నష్టపరిహారం అందలేదని, అయినా కూడా మా భూముల ఆన్లైన్ తొలగించడం చాలా దారుణంగా ఉందని, మేము బ్యాంకుల దగ్గరికి లోన్ రెన్యువల్‌కి వెళితే మీ భూములు ఆన్లైన్లో లేవు ,వన్ బి ,అడంగల్ రావడంలేదని అధికారులు తెలుపుతున్నారనీ, మా గోల్డ్‌లోను రెన్యువల్ చేసుకోవాలంటే వన్‌బి అడంగల్ కావాలని బ్యాంకు అధికారులు అడుగుతున్నారని, పంటలకు డ్రిప్ సౌకర్యం కావాలంటే ఆన్లైన్ కావాలని డ్రిప్ అధికారులు తెలపడంతో మా భూమి ఆన్లైన్‌లో లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, చర్యలు తీసుకొని భూములు ఆన్లైన్ అయ్యేలా చూడాలని రైతులు తాహసిల్దార్ మురాషవల్లి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎంపీటీసీ రమాదేవి, గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగ నరసింహారెడ్డి , వీఆర్వో శ్యాంబాబు, రెవెన్యూ సిబ్బంది మందపల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు కొట్టివేత



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం పెద్ద గొల్లపల్లెకు చెందిన బుట్టి మాని తిమ్మయ్య అనే వ్యక్తిని అతని స్నేహితులైన తిమ్మయ్య రెడ్డిచర్ల రామకృష్ణ హత్య చేశారని ఆరోపణపై నమోదైన కేసును రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్‌కుట్టి శుక్రవారం సాయంత్రం కొట్టివేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సుండుపల్లి మండలం పెద్ద గొల్లపల్లికు చెందిన బుట్టి మాని తిమ్మయ్య, రెడ్డిచర్ల రామకృష్ణ బుట్టి మాని చిన్నప్ప సోదరుడైన తిమ్మయ్య ముగ్గురు ప్రాణ స్నేహితులు. ముగ్గురు కలిసి మెలిసి తిని, తిరుగుతూ తాగుతూ ఉండేవారు. చిన్నప్ప సోదరు డైన తిమ్మయ్య కు అదే గ్రామానికి చెందిన ఎర్రయ్యకు నవంబర్ నెల 2019లో భూమి తగాదాలు వచ్చాయి. చిన్నప్ప సోదరుడైన హేతుడు తిమ్మయ్య ఎర్రగొల్ల ఎర్రయ్యకు అనే వ్యక్తికి మద్దతు తెలిపాడని మొదటి ముద్దాయి అయినా బుట్టివాని తిమ్మయ్య రెండవ ముద్దాయి రెడ్డి చర్ల రామకృష్ణ కలిసి ఒక పథకం ప్రకారం రెడ్డి చర్ల రామకృష్ణ ఇంట్లో 2019 నవంబర్ 7 న హత్య చేశారని సుండుపల్లి పోలీసులు 2019 లో 302, 201 ఐపీసీ ప్రకారం హత్య కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణ ప్రకారం హతుడైన తిమ్మయ్యను రెండవ ముద్దాయి రెడ్డి చర్ల రామకృష్ణ చేతులు విరిచి వెనక్కి పట్టుకోగా మొదటి ముద్దాయి అయినా బుట్టి మాని తిమ్మయ్య రోకలి బడితో తలపై బాధడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయినట్లు పోలీసులు కోర్టుకు నివేదించారు. ఈ కేసు పై పూర్తి విచారణ చేసిన అనంతరం పోలీసులు కేసును రుజువు చేయడంలో విఫలమయ్యారని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి కొట్టేశారు మొబైల్ తరఫున న్యాయవాది టి .ఈశ్వర్, పి రెడ్డయ్య వాదించారు.

# బలవంతపు రాజీనామాలు చేయించిన వాలంటీర్లను కొనసాగించాలి




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లను, అందులో బలవంతంగా రాజీనామాలు చేయిచింన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శుక్రవారం రామసముద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద వాలంటీర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రెండు లక్షల 60వేల మంది వాలంటీర్లందరిని కొనసాగిస్తామని, 10 వేలు వేతనం వాలంటీర్లు అందరికీ ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని, ఇప్పటికీ వాలంటీర్ల బకాయి వేతనాలు కానీ, కొనసాగింపుపై స్పష్టతగానీ, పెంచుతానన్న వేతనంపై క్లారిటీ ఇవ్వటం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్, ఫయాజ్, బాబాజాన్, వెంటాచలపతి, వెంకటరెడ్డి, సల్మా, కిరణ్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న భవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

రాజంపేట,మేజర్ న్యూస్ గీతా జయంతిని పురస్కరించుకుని డిసెంబర్ 1న ఆదివారం ఉదయం 9 గంటలనుండి రాజంపేట పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భగవద్గీత ఆరవ అధ్యాయంలోని శ్లోకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో విద్యార్థులు భగవద్గీత ఆరవ అధ్యాయం ఆత్మసంయమయోగం లోని 47 శ్లోకాలను చెప్పాల్సి ఉంటుందన్నారు. 6, 7 తరగతులు ఒక విభాగం గాను, 8,9,10 తరగతులు ఒక విభాగంగాను పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. సంపూర్ణ భగవద్గీత మీద 18 సంవత్సరాల లోపు వారు జూనియర్ విభాగంగా, 18 సంవత్సరాలు పైబడిన వారు సీనియర్ విభాగంగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రతి విభాగం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. వివరాలకు గోపిబాబు 91107 79066, వెంకటరమణ 94925 62744నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# స్థల పరిశీలన చేసిన ఎంపీడీవో

## ఈ స్థలం తమదేనంటూ ఎంపీడీవోతో పేర్కొన్న బాధితులు



ములకలచెరువు,మేజర్న్యూస్: ములకలచెరువు మండల కేంద్రం లోని కదిరి రోడ్డుకు సమీపాన రవ ణమ్మ, నీలకంఠా రెడ్డికు చెందిన భవనం ఉంది. 20 సంవత్సరాలుగా ప్రభుత్వానికి అద్దెకివ్వగా అందులో బీసీ హాస్టల్ నిర్వహిసు_్తన్నారు. ప్రతి నెల యజమానులైన రవణమ్మ, నీలకంఠ రెడ్డికు అద్దెను సైతం ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే రెండు నెలల క్రితం బీసీ హాస్టల్ నిర్వహిస్తున్న స్థలం తమదేనంటూ కొందరు కబ్జాదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీడివో హరి నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, ఈవో ఆర్‌డి మోహన్ ప్రతాప్ ప్రభుత్వ హాస్టల్ భవనాన్ని, స్థలాన్ని పరిశీలించారు. 24 సంవత్సరాల నుంచి ప్రభుత్వం నీలకంఠరెడ్డి, రమణమ్మ దంపతులకు చెల్లిస్తోందని విషయాన్ని ఎంపీడీవో వెల్లడి. దీనిపై నివేదిక తయారు చేసి ఎవరు నిజమైన అర్హులు ఉన్నతాధికారులకు నివేదికిస్తామన్నారు.

# సచివాలయ సిబ్బందిచే చైతన్య సంస్థ సందర్శన

## - తమవంతు సాయంగా నిత్యావసర సరుకులు వితరణ

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని దేవతా నగర్ నందుగల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు శుక్రవారం వెంకప్ప కోట సచివాలయం పంచాయతీ సెక్రెటరీ కే.రవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.మెహతాజ్,విలేజ్ సర్వేయర్ ఏం.భాస్కర్ నాయక్,మహిళా పోలీస్ అండ్ జిఎంఎస్కే డి.శ్రావణి కుమారి, డిజిటల్ అసిస్టెంట్ ఎస్.షాబీన్ తాజ్ చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థను సందర్శించారు. స్వచ్ఛంద సేవా జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి పిల్లల యోగక్షేమములు విద్యా, వైద్యం, పోషకాహారం ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల గురించి సంస్థలో జరుగు వివిధ కార్యక్రమాలు పిల్లల దినచర్య గురిం చి వివరించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ కే.రవి మాట్లాడుతూ పిల్లలు కావా ల్సిన బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు ఆరోగ్యం విద్య పట్ల ప్రభుత్వం అందించే పథకాలు పిల్లలకు చేరవేయు విధంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.మెహతా జన్మదినం సందర్భంగా పిల్లలకు కావలసిన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితారాణి ముత్తు ప్రధానోపాధ్యాయురాలు గిరిజమ్మాల్, ఉపాధ్యాయుల బృందం, పిల్లలు, వృద్దులు వెంకప్ప కోట సచివాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.




# టీడీపీ సభ్యత్వం పొందితే.. కుటుంబానికే భరోసా

## టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమో దు అంటే కేవలం గుర్తింపు మాత్రమే కాదని.. టిడిపి పార్టీ సభ్యత్వం ఆ కుటుంబానికే భరోసా లాంటిదని తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సభ్యత్వ నమోదు పై విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రధాన్యత తెలియజేశారు. తెలుగు దేశం పార్టీకి సంబంధించి వంద రూపాయలతో సభ్యత్వం తీసు కుంటే.. రెండేళ్ల పాటు రూ.2లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు అదే రూ.100తో 5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తు న్నట్లు పేర్కొన్నారు. కుటుంబ పెద్దకు దుర దృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుం దన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏవైనా పదవులు కావాలన్నా.. లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా.. సభ్యత్వ నమోదు తప్పని సరి అన్నారు. త్వరలో క్లస్టర్ ఇన్ ఛార్జి, యూనిట్ ఇన్ ఛార్జి, పోలింగ్ బూత్ ఇన్ ఛార్జిలకు టెలిగ్రామ్ బాట్ ద్వారా టిడిపి సభ్యత్వం నమోదుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు త్యాగరాజు, సురేష్ ఎక్స్‌సర్పంచ్, మండల అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కె.వి రమణ, పెదమండెం మండల అధ్యక్షుడు ప్రసాద్, విశ్వనాథ్ రెడ్డి, తులసీదర్ నాయుడు, సుభహాన్, సిద్ధమ్మ, రాఘవరెడ్డి, కిష్టప్ప, లోక్నాథ్ రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కిష్టప్ప కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# విరుపాక్షేశ్వర స్వామి శివాలయంలో అన్నదానం



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ వీరుపాక్షేశ్వర స్వామి శివాలయంలో మాలాధారణ భక్తులైన అయ్యప్ప స్వాములుకు గోవింద స్వాములకు ఆలయ పెద్దల ఆధ్వర్యంలో ఐదో రోజు అయినా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మండలంలోని నలుమూలల నుంచి అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమం అయ్యప్ప స్వాములు గోవింద స్వాములు దీక్ష ఉన్నన్ని రోజులు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ పెద్దలు కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గోవింద భక్తులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం

## ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని ఉద్దేశ్యంతో అభివృద్ధిని ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని మైసూర్ వారి పల్లె గ్రామాల్లో గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో డ్రైనేజీ కాలువల పనులు పనులకు ఇన్చార్జి రూపానందరెడ్డి ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మిమ్మ భూమి పూజ కార్యక్రమాలను నిర్వహిం చారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రూపానంద రెడ్డి అరవ శ్రీధర్‌లో మాట్లాడుతూ ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైసూర్ వారి పల్లి గ్రామసభకు వచ్చిన సందర్భంలో గ్రామానికి మౌలిక వసతులుగాను రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఘనంగా పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవనకళ్యాణ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కంకణ బద్దలై వీరు ఇరువురు పనిచేస్తున్నారని అన్నారు. గత ప్రభు త్వం కంటే ఈ ప్రభుత్వం ఎంతో మేలు అని రాష్ట్ర ప్రజలు ఉమ్మడి ప్రభుత్వాన్ని కొనియాడుతున్నారని అన్నారు. రైల్వేకోడూరు నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఉమ్మడి ప్రభుత్వం సత్తా చాటుతామని అన్నారు. అనంతరం ముక్కారూపానంద రెడ్డి ముక్కా వరలక్ష్మలను మైసూరావారి పల్లె గ్రామ సరిహద్దునుండి పూలమాలతో శాలువాలతో ఘనంగా స్వాగతం పలుకుతూవారి ఇరువురిని గజమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంయుక్త, జనసేన నాయకులు నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్స్, వెంకటరమణ, సూరప రాజు పల్లి మాజీసర్పంచ్ సుబ్బరాజు, రాయుడు, సుబ్బరాయుడు, రమణా రెడ్డి, గుండయ్య నాయుడు, రమణరాజు, తిరుపతి శేఖర్, సుబ్బ రామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్‌రాజు, మాజీ మండల అధ్యక్షులు గంగరాజు వెంకటే శ్వర రాజు, అధికారులు ఎంపీడీవో నాగార్జున, పంచాయతీరాజ్ డిఈ బాల నరసింహులు, భాషా, ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామసభలో తహసిల్దార్ కోసం రైతుల ఎదురుచూపు

## 11.30గంటలకూ రాని తహసిల్దార్







సుండుపల్లె మేజర్ న్యూస్ భూముల రిసర్వే జరిగిన గ్రామాలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామసభలు సుండుపల్లెలో తూతూ మంత్రంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని భాగంపల్లెలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో అధికారుల కోసం రైతులు ఎదురు చూడాలి వచ్చింది. రీ సర్వే లో జరిగిన తప్పులను సవరించుటలో భాగంగా భగంపల్లెలో గ్రామసభ ఏర్పాటు చేశారు. శుక్రవారం 11.30 గంటలకు కూడా తహసిల్దార్ దైవాదినం గ్రామ సభకు హాజరుకాక పోవడం గమనార్హం .గ్రామ సభకు మండల సర్వేయర్ వెంకట సుబ్బయ్య,గ్రామ రెవెన్యూ అధికారీ విజయ లక్ష్మి,గ్రామ సర్వేయర్లు సమయానికి హాజరయ్యారు. గ్రామ సభకు వచ్చిన రైతుకు తమ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వెళితే సారొస్తాడు వుండండంటూ విఆర్ఓ, సర్వేయర్ కూర్చోబెట్టారు. 11.30 గంటల వరకు కూడా తహసిల్దార్ రాక పోవడంతో కొందరు రైతులు భోజనం టైంకు వస్తారులే అంటూ నిట్టూర్చారు. అయితే సుమారు11.40గంటలకు గ్రామసభకు వచ్చిన తహసిల్దార్ దైవాదీనం మాత్రం ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు. గ్రామసభలో గంట సమయం కూడా అధికారి లేరని మధ్యాహ్నం కొందరు రైతులు తెలిపారు. పేరుకే గ్రామ సభలని సమస్యలు పరిష్కరించేదేవరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గుర్రప్పపాలెంకు దారి వేసిన బత్యాల

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) గతంలో కాలిబాట వుండే గుర్రాన్ని పాలెం కు శుక్రవారం తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు రైల్వేకోడూరు నుండి గుర్రప్పపాలెంకు వెళ్లే దారి నడవడానికి వీలు లేకుండా ఉన్న దారికి అడ్డంగా, పంచాయతీ పారిశుధ్య కార్మికులు దారి మొత్తం చెత్త వేయడంతో గుర్రాన్ని పాలెం గ్రామస్తులు గురువారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల రాయుడుని కలవగా వారి సమస్యను తెలిపారు. ఆయన ఆ ప్రదేశాన్ని శుక్రవారం సందర్శించి జేసీబీని ఏర్పాటు చేసి ఆ చెత్తను సొంత నిధులతో క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బత్యాల చంగల్ రాయలుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 6వ వార్డును సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ





ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఆరవ వార్డు జ్వరాలతో అట్టుడికిన విషయం తెలిసిందే. ముదునూరు టౌన్ ఆరో వార్డులో జ్వరస్థితిగతులను పరిశీలించేందుకు జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉమామహేశ్వర్ కుమార్ శుక్రవారం ముద్ద నూరు విచ్చేశారు. ఈ సందర్భంగా జ్వరాలు సోకి, కోలుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మురికి కాలు వను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ముద్దనూరు ప్రాథ మిక కేంద్ర వైద్య అధికారులతో కలిసి, పరిసరాలను పరిశీలించారు. జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జ్వరాలు సోకిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకునితగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరిష్మా, మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య, ముద్దనూరు మండలం ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ శోభకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : ప్రతి మహిళ ఆర్థిక భరోసా కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు శుక్రవారం కమలా పురం నగర పంచాయతీ వద్ద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో డిసిసి బ్యాంకు ఆవరణంలో అర్బన్ మార్కెట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి సంక్షేమానికి అనేక నిధులను కేటాయిస్తూ ముందుకు సాగుతుందన్నారు డ్వాక్రా మహిళలు స్వతహాగా తయారు చేసి నటువంటి పిండి వంటలను ప్రజలకు సరసమైన ధరలకు అమ్మా లన్నారు ప్రతి ఒక్కరూ డ్వాక్రా మహిళలు తయారుచేసిన దాని ద్వారా వారి ఆర్థిక భరోసాకు ఉతమిచ్చిన వారమవుతామన్నారు. డ్వాక్రా మహిళలు మరింత అభివృద్ధి కోసమే వారి కావాల్సిన ఆర్థిక సాయం బ్యాంకు రుణాల ద్వారా అందించాలని అధికారులకు తెలిపారు బ్యాం కులు ఇస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి కృషి చేయాల న్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి జీవన జీవనోపాధి కోసం రుణాలను అందిస్తుందన్నారు బ్యాంకు వారు అందిస్తున్న రుణాలను తీసుకొని ఏదో ఒక జీవన ఉపాధి కొరకు ఆ డబ్బును ఉపయోగించుకోవాలన్నారు అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన జాబ్ మేళా ను ఆయన ప్రశ్నించారు అక్కడ ఉన్న వారితో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఏదో గొప్ప అవకాశం అని ప్రతి ఒక్కరూ యువత ఇలాంటి జాబ్ మేళాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇంకా కంపెనీలు ముందుకు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు ఉపాధి పొందిన మీరు మరో 10 మం దికి ఉద్యోగాలు ఇస్తే స్థాయికి చేరుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఏదో ఒక కంపెనీలో ఉద్యోగం సంపాదించి వారి కుటుంబాన్ని పోషించుకునే స్థాయికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ నాగేంద్ర, లావణ్య, ప్రజోద్ కుమార్ టిడిపి నాయకులు ఖాదర్ బాషా వాసుదేవ రెడ్డి రాఘవరెడ్డి దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి దాదిరామయ్య ప్రసాద్ రెడ్డి నబి.రెడ్డి కరీం, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, ఎర్రముక్కపల్లె, రిమ్స్, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు అర్బన్, దువ్వూరు, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

## విగ్రహాలను చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలం పోలి చెరువు కట్టపై గల శ్రీఅంజ నేయస్వామి గుడిలో ఈనెల 17వ తేదీన జరిగిన ఆంజ నేయస్వామి, లక్ష్మీదేవి, వినాయక ఇత్తడి విగ్రహాలను చోరీ కేసును రూరల్ పోలీ సులు ఛేధించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం రాజంపేట డీఎస్పీ యన్.సుధాకర్ బాబు మీడియాకు వివరాలు వెల్లడించినారు.ఈ రోజు కడప తిరుపతి రోడ్డులోని రాజంపేట అయ్యప్ప స్వామి గుడి వద్ద కడపకు చెందిన షేక్ మస్తాన్ (27), సయ్యద్ మస్తాన్ బాషా (34)ఇద్దరు ముద్దాయిల అదుపు లోనికి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 50,000 విలువ చేసే మూడు ఇత్తడి విగ్రహాలు స్వాధీనం చేసుకొని, నందలూరుకు సంబంధించి మరో కేసు లో 8000 నగదు సీజ్‌చేసి, ముద్దాయిలను రిమాండ్‌కు తరలించారు. సమా వేశంలో సి.ఐ.రామాంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారబోతున్న రామాలయం రూపు రేఖలు

### బత్యాల సొంత నిధులతో ఇప్పటికే 80 దేవాలయాలు పూర్తి ఇది 81వ దేవాలయం

రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రకాష్ నగర్ ఎస్టీ(యానాది) కాలనీలో కొద్దిరోజుల క్రితం ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు విచ్చేయగా ఆయన దృష్టికి స్థానికంగా నివాసం ఉంటున్న గిరిజన ప్రజలు వారి సమస్యలను తెలియజేయడంతో పాటు వారికి దేవాలయం లేదని ఒక పందిరి లాగా వేసుకొని ఆ రాములవారి చిత్రపటాన్ని పెట్టుకుని పూజలు నిర్వహించుకుంటున్నామని ఎంతోమంది నాయకులు ఎలక్షన్ టైం లో వస్తుంటారు పోతుంటారు కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత ఒక్క నాయకుడు కూడా మా వద్దకు రారని మమ్మల్ని మా సమస్యలను పట్టించుకునే నాథులే లేరు. అలాంటిది మీరు మా వద్దకు వచ్చి మా సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు మేము అడగగానే మీ సొంత నిధులతో రామాలయాన్ని నిర్మించి ఇస్తామని తెలపడం మాకు చాలా సంతోషం గా ఉంది అంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నంపల్లి గ్రామం ప్రకాష్ నగర్ ఎస్టి కాలనీలో బత్యాల రాకతో రామాలయం రూపురే ంఖలు మారబోతున్నాయా.! నియోజకవర్గంలో ఇప్పటికే ఆయన సుమారు 80 దేవాలయాలు పూర్తి చేశారని 80వ దేవాలయం రైల్వేకోడూరు మండలం సిద్ధారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంకాలమ్మ ఎస్టీ కాలనిలో నిర్మాణం దాదాపు పూర్తి అయిపోయిందని మంచి రోజు చూసుకొని స్థానిక ప్రజలతో కలిసి ఆలయాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు., అలాగే ప్రకాష్ నగర్



ఎస్టి కాలనీలో నిర్మించబోయేది 81వ దేవాలయము అని చెబుతున్నారు. ఆ రాములవారి ఆశీస్సులతో మూడు నెలలలో ఈ రామాలయాన్ని పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నట్లుగా తెలియజేస్తున్నారు. అలాగే ఇప్పటివరకు నిర్మించిన ఏ దేవాలయంలో కూడా ఆయన పేరు కానీ, ఫోటో గాని వేయించలేదని ఎందుకంటే కుడి చేతితో చేసే సాయం (మేలు) ఎడమ చేతికి తెలియకూడదని సిద్ధాంతంతో పనిచేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ 81వ రాములవారి దేవాలయాన్ని కూడా అతి తొందరలో నూతన నిర్మాణాన్ని బత్యాల చేపట్టబోతున్నట్లుగా స్థానిక గిరిజన(యానాది) ప్రజలు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారంలో రోడ్ల భవనాల శాఖ విఫలం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రోడ్ల భవనాల శాఖ వారి పనితీరుపై మండల ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు రోడ్ల భవనాల శాఖ తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉన్నాయని ప్రమాదాలు జరిగిన తర్వాతనే వారి స్పందిస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసం అని ప్రజల డబ్బు లక్షలు జీతాలు తీసుకుంటున్న వారు ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని ప్రజలు ఆరోపిస్తున్నారు ఆనంపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ మార్చడం వలన సరిహద్దు ప్రాంతం నుంచి ప్రయాణించే ప్రయాణికులు అనేకసార్లు బండి అదుపుతప్పి ప్రమాదాల జరుగుతున్న మాట వాస్తవం అలాగే పాత చర్చికి దగ్గరలో భారీ వృక్షము పూర్తిగా ఎండిపోయి ప్రమాదాన్ని తలపిస్తూ ఉన్నప్పటికీ కూడా ఆ వృక్షము ఏదైనా పెద్ద గాలి సంభవించినప్పుడు క్రింద పడితే భారీ నష్టం తప్పదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేసి అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ప్రమాదం జరగని తర్వాత చేద్దామన్న రీతిలో వారు వ్యవహరిస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడంలో నిలువెత్తు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు అలాగే వైయస్సార్ సర్కిల్ దగ్గర రోడ్డు మధ్యలో పెద్ద అగాధం గుంత ఏర్పడడం వల్ల ప్రయాణించే ప్రయా ణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు సమస్య ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారంలో వారు చొరవ చూపిన పాపన పోలేదు భాకరాపురం కొత్తపల్లి దగ్గర స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల జరిగిన ప్రమాదం మండల ప్రజలు మర్చిపోలేదు అప్పుడు తక్షణమే స్పీడ్ బ్రేకర్లు వేయడం జరిగింది కాబట్టి సమస్యల పరిష్కారంలో మండల స్థాయి రోడ్ల భవనాల శాఖ అధికారులు చొరవ చూపాలని ఆ విధంగా జిల్లా స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



## అసంపూర్ణంగా మధ్యాహ్న భోజన పథకం మెనూ

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దాదాపు 1400 మంది విద్యార్థులు పైచిలుకు విద్యను అభ్యసిస్తూ ఉన్నారు జిల్లాలో నలుమూలల నుండి ఈ పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నప్పటికీ కొత్తగా ఎన్నికైన చైర్మన్ పాఠశాల యాజమాన్యంతో కలిసి నిర్ణయాలు సత్వరమే తీసుకుంటున్నప్పటికీ కూడా ఇంకా కొన్ని సమస్యలు అక్కడ ఉన్నాయి ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం లో వారంలో ప్రతిరోజు ఏ ఏ రకమైన భోజనం విద్యార్థులకు ఏర్పాటు చేస్తారు విద్యార్థులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులకు కూడా తెలియాలి అందుకే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు పరుస్తుంది అందుకు రాష్ట్రంలోనే ఉత్తమ సేవ గుణం కలిగిన డొక్కా సీతమ్మ పేరుతో జరిగే ఈ పథకం కి ఎలాంటి చెడ్డపేరు రాకూడదని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తుంది ఇక్కడమధ్యాహ్నం భోజన కార్యక్రమం మెనూ ప్రకారం జరుగుతుంది కానీ వాటి వివరాలు విద్యార్థులకు తల్లిదండ్రులకు కచ్చితంగా తెలియాలి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సైబర్ నేరాల నియంత్రణపై వ్యాసరచన పోటీలు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల నియంత్రణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శుక్రవారం ఆ పాఠశాలలో సైబర్ నేరాల నివారణలో యువత యొక్క పాత్ర అనే అంశంపై వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. పాఠశాల కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వివిధ రకాల నివారణపై అవగాహన కలిగిండాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటి నియంత్రణకు కృషి చేయాలన్నారు. వ్యాసరచన పోటీల ద్వారా విధ్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఎంతో దోహద పడుతుందన్నారు.

## లింగాల పోస్ట్ ఆఫీస్ 11 అవుతున్న మూసి వేసిన పోస్ట్ ఆఫీస్



లింగాల, మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని లింగాల గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఉదయం 9 గంటలకు తెరవాల్సిన పోస్ట్ ఆఫీస్ ఉదయం 10:45 అవుతున్న మూసి వేసిన పోస్ట్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ ఖాతా దారులు సెలవు దినం కానప్పటికీ ఇంత వరకు పోస్ట్ ఆఫీస్ ఎందుకు తెరవలేదని ఖాతాదారుల అంటున్నారు. ఇది అధికారులు నిర్లక్ష్యమేనని ఖాతాదారులు ఇలా ఎన్నోసార్లు మూసివేశారు అని ఒకరికొకరు గుసగుసలాడుతున్నారు. ఇంత వరకు ఎందుకు తెరవడం లేదొ అర్థం కాలేదంటున్న ఖాతాదారులు. ఇకనైనా పై అధికారులు స్పందించి లింగాల పోస్ట్ ఆఫీస్ అధికారులను పై అధికారులు హెచ్చరించాలని ఖాతాదారులు అంటున్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం పంటలకు ప్రాణం



పులివెందుల, మేజర్ న్యూస్: పులివెందుల మండలం లోని ఈ.కొత్తపల్లి గ్రామపంచాయతీలో రైతు రమాదేవి కి 200 లీటర్లు జీవామృతం తయారు చేయించడం జరిగింది 200 లీటర్ల డ్రిమ్ము తీసుకుని 10 కేజీల పేడ,10 లీటర్ల మూత్రం రెండు కేజీల నల్ల బెల్లం, రెండు కేజీల పప్పు దినుసులు పిండి గుప్పెడు పుట్ట మట్టి వేయడం జరిగింది. వీటిని పొద్దున్నే సాయంత్రం ఒక కర్ర సహాయముతో సవ్య దిశలోతిప్పడం జరుగుతుంది నాలుగు రోజుల తర్వాత పంటకు పారించుకోవడం లేదా డ్రిప్పుకు ఎక్కించడం జరుగుతుందని ఆ రైతు అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైన భాస్కర్ రెడ్డి, ఐసిఆర్‌పిలు, సుభాని, ప్రవీణ, లక్ష్మీదేవి, జలత, రైతులు మల్లేశ్వరి, నాగేశ్వరమ్మ, అశోకు, సాయి పాల్గొన్నారు.

# ఊటుకూరు వారి పెళ్లి వేడుకలో వైయస్సార్సీపి ప్రముఖులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రింగ్ రోడ్ సమీపాన ఉన్నటువంటి ఎస్సీ ఎస్సార్ కల్యాణ మండపం నందు శుక్రవారం జరిగిన ఊటుకూరు విధ్యానంద రెడ్డి సోదరి మాధురి రెడ్డి నరేంద్ర రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, నూర్ బాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ లు కోడి రమణ , పార్నపల్లి కిషోర్ ,వైఎస్సార్సీపీ నాయకులు సర్వోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా యంత్ర టు కె 24 వేడుకలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల యందు రెండవరోజు యంత్ర 2కె24 జాతీయ సదస్సును గణంగా నిర్వహించారు అని మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ట్రైనర్ రాహుల్ రంజన్, హెడ్ ఓపెరట్షన్స్ (టెక్నికల్), ఏ.ఎం.కె. ఇండస్ట్రీస్ ఎఫ్ 3 కార్ డిజైన్ మరియు పనితీరుని విద్యార్థిని విద్యార్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ అరుణకాంతి, వైస్ ప్రిన్సపాల్ . జి వి సుబ్బారెడ్డి , కళాశాల అధ్యాపకులు వై.రామేశ్వర రెడ్డి, ఎం. సూర్యనారాయణ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ సి చంద్ర శేఖర్, ఎం రాజేష్ కె పవన్ కుమార్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ అరుణకాంతి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో పాల్గొని నిపుణ్యతను పెంపొందించు కోవాలని సూచించారు. కార్ మోడల్ డిజైన్, పనితీరుని వివరిస్తున్న ట్రైనర్ రాహుల్ రంజన్ కార్యక్రమంలో కార్ మోడల్స్‌నీ ప్రదర్శిస్తున్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్. తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా గ్లైసిల్ అమ్మకాలు



తొండూరు, మేజర్‌న్యూస్ : ఇదొక కలుపు నివారణ మందు గ్లైసిల్ అన్ని మందుల లాంటిది కాదిది. భస్మాసుర హస్తం కలుపే కాదు. ఇది పడిన చోట పచ్చ గడ్డి మాడి మసి పోవాల్సిందే. కలుపుతో పాటు మానవాళికి మేలు చేసే క్రిమికీటకాదులు కూడా కనిపించకుండా పోతాయి. పిచికారి చేసే వాళ్లకు కూడా తీవ్ర నష్టం కలిగిస్తుంది. అనారోగ్యాలపాలు చేస్తుంది. వాస్తవానికి ఇది నిషేధిత పురుగుమందుల జాబితాలో ఉంది. అయినా సరే తొండూరులో విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నట్లు రైతులు చెప్పుతున్నారు. సంబంధిత అదికారులు మాత్రం చూసి చూడనట్లు వివరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. గ్లైసిల్ నిషేధిత పిచికారి మందు కాబట్టి ఎరువుల దుకాణ యాజమాన్యులు రైతుల దగ్గర నుంచి అధిక వసూలు చేసి విచ్చలవిడిగా విక్రయాలు చేసి దోరికాడికి దండుకుంటున్నారు.

# విద్యుత్ రంగ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పట్టించుకోండి

## విద్యుత్ మంత్రికి ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ వినతి

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: విద్యుత్ ఉద్యోగుల , కాంట్రాక్టు కార్మికుల దీర్ఘ కాలిక సమస్యలను పరిస్కరించాలని కోరుతూ ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి ఆధ్వర్యములో యూనియన్ ప్రతినిధిలు అమరావతిలోని రాష్ట్ర సచివాలయము లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు రెండు డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే పి. ఆర్.సి బకాయిలు ఆలస్యమౌతున్నాయని పరిష్కరించాలని మంత్రి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు .విద్యుత్ సంస్థల్లో వేలాది కింద స్థాయి పోస్ట్ ఖాళీగా ఉన్నాయని ఉన్న ఉద్యోగుల మీద రోజురోజుకు పనిభారం పెరుగుతున్నదని అన్నారు. ఖాళీ పోస్టులను ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల తో భర్తీ చేయాలనీ కోరారు. పెర్మనెంట్ ఉద్యోగులు చేయాల్సిన ప్రమాద పనులు సైతం కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తున్నారని కావున అన్ని విధాలా అనుభవము కలిగిన కాంట్రాక్టు కార్మికులతో ఖాళీ పోస్టు లు భర్తీ చేస్తే విద్యుత్ వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించవచ్చని అన్నారు .కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అనేకమార్లు ఎపి జెన్‌కో యాజమాన్యం దృష్టికి తెచ్చామని అయినా స్పందన లేదన్నారు. కార్మికుల సమస్యల మీద విద్యుత్ మంత్రిని కలిసి విన్నవించినా ఫలితం లేకపోడంతో నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరై నిరసన తెలుపుతున్నామని అన్నారు. గతములో 2018 లో చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న సమయములో కాంట్రాక్టు కార్మికులకు వంద శాతము వేతనాలు పెంచడమే కాకుండా వేతనసవరణ ఆలస్యమైన నెలలకు అరియర్స్ కూడా ఇచ్చారని అన్నారు. కానీ 2022 లో జరగాల్సిన వేతన సవరణ 16 మాసాలు ఆలస్యముగా 2023 ఆగష్టు లో వేతన సవరణ చేశి అరియర్స్ ను ఇవ్వలేదన్నారు .విద్యుత్ యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికుల విషయములో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని అరియర్స్ విషయములో ఉద్యోగుల విషయములో ఒకలా కాంట్రాక్టు కార్మికుల విషయములో ఒకలా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వేతన సవరణ 2022 ఏప్రిల్ నుండి వర్తింప చేసి పెర్మనెంట్ ఉద్యోగులకు విడతల వారీగా పి ఆర్ సి అరియర్స్ బకాయిలు చెలిస్తున్నారని కాని తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికులకు అరియర్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు .అరియర్స్ ఇవ్వకపోకడము వలన ఒక్కో కార్మికుడు సుమారు ఒక లక్ష రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా అరియర్స్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు .ఈ విషయములో ప్రస్తుత ప్రభుత్వము న్యాయం చేయాలనీ కోరారు. ఎపి జెన్ కో



కాంట్రాక్టు కార్మికుల్లో అనేక మంది 15 నుండి 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు ఎక్కువ శాతము శాతము అన్ స్కిల్డ్ లోనే ఉన్నారని పనిలో వారు మంచి అనుభవము కలిగి ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా , తదితర విద్యార్హతలు ఉన్నప్పటికీ అన్ స్కిల్డ్ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఎపి ట్రాన్స్ కో , డిస్కోమ్ లో మాత్రమూ ఐ టి ఐ ఉన్న కార్మికులకు స్కిల్డ్ , డిప్లొమా విద్యార్హత ఉన్న కార్మికులకు హైలీ స్కిల్డ్ గా వేతనాలు ఇస్తున్నారని, కానీ ఎపి జెన్ కోలో విద్యార్హతలు ఉన్న అన్ స్కిల్డ్‌లోనే ఉన్నారని కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం అన్యాయమని ఆవేదనను వ్యక్తం చేశారు. ఒకే రాష్ట్రములో కొన్ని విద్యుత్ సంస్థల్లో ఒక మాదిరిగా ఎపి జెన్ లో ఒకలా గ్రేడ్ ఇవ్వడం అన్యామన్నారు.పెర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని ఉద్యోగులకు సీనియారిటీ మేరకు పదోన్నతి ఉంటుందని కానీ కాంట్రాక్టు కార్మికులకు 15, 20 ఏళ్ళుగా పని చేసిన ఎలాంటి ఎదుగూబొదుగూ లేదని కార్మికుల గ్రేడ్స్ లో మార్పులు చేయాలనీ డిమాండ్ చేశారు. గతములో చంద్రబాబు ప్రభుత్వములో 2018 సంవత్సరము లో జరిగిన వేతన సవరణలో పది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేశుకున్న ప్రతి కార్మికుడికి సర్వీస్ ఇన్సెంటివ్ కింద నెలకు ఐదు వందల నుండి వేయి రూపాయలు ఇచ్చేవారని 2023 లో గత ప్రభుత్వ హయాములో దాన్ని కూడా తొలగించారని దాని వెంటనే పునరుద్దరించాలని కోరుతున్నామని అన్నారు .మంత్రిని కలిసినవారిలో యూనియన్ నాయకులూ మోహన్ రావు , శంషేర్ వలి ఉన్నారు.

# డా. హెూమి జె. భాభా. జన్మదిన వార్షికోత్సవం

వేముల మేజర్ న్యూస్ : వేముల మండలం తుమ్మలపల్లి యు సి ఐ ఎల్ డా. హెూమీ జె భాభాకు నివాళులర్పించిందిబీ ప్రపంచం దార్శనిక నాయకుడి 115వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటుందిబీ డా. హెూమి జె. భాభా. అతను దేశానికి అణుశక్తి రంగంలో మార్గదర్శకుడు. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, తుమ్మలపల్లె యూనిట్ ఆయనకు నివాళులర్పించింది. ఎమ్ ఎస్ .రావు, జి ఎం ఈ ఎస్, సుమన్ సర్కార్, డీజీఎం (మిల్లు) మరియు శ్రీ కిషోర్ భగత్, డీజీఎం (గని) పర్యవేక్షణలో ఆయనకు నివాళిగా ఒక సాంకేతిక అతిథి ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బి ఐ ఎస్ డైరెక్టర్, హెడ్ డాక్టర్ భవాని హాజరయ్యారు. డా. భవానీ అణు, పారిశ్రామిక, వైద్య, వ్యవసాయ, ఆహారం మరియు అనేక ఇతర రంగాలలో బి ఐ ఎస్ యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. కార్యక్రమానికి యాంకరింగ్‌ని ఎన్వి రాజేష్ మరియు పి.శ్రీహర్ష చేసారు. అమ్జద్ అలీ ధన్యవాదాలు తెలిపిన ఓటు. డాక్టర్ భవానికి శ్రీ సి.మతివానన్, బి.శ్రీకాంత్ జ్ఞాపికలను, బొకేను అందజేశారు. ముఖ్య అతిథిని సుమన్ సర్కార్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యు సి ఐ ఎల్ ఏఎండిడి ఏఆర్‌సి ఎస్ఎంఎస్ నుండి ఉద్యోగులు ప్రదర్శించారు. సోంజోయ్



ఛటర్జీ, డా. బి. నవీన్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, విజయ్ కుమార్, ఎల్.రాజేష్, ఎల్.కె.రంగయ్య, ఎల్.కె.రావు, కె.నాగరాజు, జె.డి.కన్నన్, టి.సి.ఎస్.రెడ్డి, విపిన్ కుమార్ శర్మ, బిటిహెూత్రి, సూర్యభాను సింగ్, హిమాన్షు తివారీ, ఎన్.వి.వి.ఎస్.బాబు, మోహన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బి.టి.రావు, ఇ.రాజు, ఎండీ మునీర్, గణేష్, తదితరులున్నారు.

# బాలికలకు నెలసరి సమస్యలపై అవగాహన సదస్సు : వైస్ చైర్మన్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఉర్దూ బాలికోన్నత పాఠశాల యందు 8 9 10 తరగతులు చదివే బాలికలకు నెలసరి సమస్యలపై అవగాహన సదస్సు ను ఫౌండేషన్ వైస్ చైర్మన్ చిత్తా ప్రజ్వల రెడ్డి, బ్రయాన్స్ హాస్పిటల్ వైద్యురాలు చిత్తా అమితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు యుక్తవయ్యస్సు వచ్చిన తర్వాత పీరియడ్స్ రావడం అన్నది పకృతి సహజమని ఆ సమయంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు తీసుకొంటే ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని ఆ సమయంలో శుభ్రతగా ఉండాలని సానిటరీ నాప్కిన్స్ తప్పకుండా వాడాలని తెలియచేస్తూ ఎన్నో సలహాలు సూచనలు బాలికలకు అందించారు. ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తా తామస్ రెడ్డి డాక్టర్ గీత సహకారంతో ప్రతి విద్యార్థినికి మెన్స్ట్రోపీడియా బుక్స్ ఉచితంగా అందించారు. ప్రధానోపాధ్యాయుడు తిరివీధి జయరాములు షరీఫ్, బాల రంగయ్య, వెంకట దేవి,




కులుసుం, మహాలక్ష్మి, సల్మా తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మదర్ తెరెసా ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# అంబరీష పాఖ్యానం ఘట్టంపై ఉపన్యాసం




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గీతా మందిరంలో శుక్రవారం సాయంకాలం విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు వి రాఘవరెడ్డి చే అంబరీష పాఖ్యానం ఘట్టంపై ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహించారు. పై కార్యక్రమాలు స్థానిక శ్రీమద్భగవద్గీత ధర్మ ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్నది. ఈనెల 26వ తేదీ శనివారం వేమల కొత్తపల్లి మాజీ సర్పంచ్ కుప్పల గంగరాజుచే కుచేల పాఖ్యానం 27వ తేదీ ఆదివారం చివరి రోజు విశ్రాంత ఉపాధ్యాయులు తొండూరు మండలం కృష్ణం గారి పల్లి శ్రీ వెంకటరామిరెడ్డి గారిచే రుక్మిణి కళ్యాణ ఘట్టం పై ఉపన్యాస కార్యక్రమం ఉంటుందని ఓ ప్రకటనలో తెలిపారు కావున భక్తులు విరివిగా పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ కుటుంబానికి అండగా ఉంటాం

### బి. మఠం సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ఛత్తీస్ ఘడ్ మావోయిస్టు దారిలో మృతి చెందిన వీర జవాన్ రాజేష్ కుటుంబాన్ని అమరవీరుల దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పరామర్శించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టు దాడిలో ఐటిబిపి జవాన్ రాజేష్ మృతి చెందడం దేశానికి తీవ్రలోటని ఆయన మరణం యావత్ ప్రజలని కలచివేసిందని ఆయన అన్నారు వారి కుటుంబానికి అన్ని విధాల బ్రహ్మంగారిమఠం మండల పోలీస్ శాఖ అండగా ఉంటుందని వారు తెలియజేశారు. కానిస్టేబుల్ ఓబులయ్య తదితరులు ఉన్నారు.

# జీవామృతం పంటలకు ప్రాణం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల డివిజన్ పులివెందుల మండలంలోని ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీలో రైతు రమాదేవి కి 200 లీటర్ల జీవామృతం తయారు చేయించడం జరిగింది. 200 లీటర్ల డ్రిమ్ము తీసుకుని 10 కేజీల పేడ,10 లీటర్ల మూత్రం రెండు కేజీల నల్ల బెల్లం, రెండు కేజీల పప్పు దినుసులు పిండి గుప్పెడు పుట్ట మట్టి వేయడం జరిగింది. వీటిని పొద్దున్నే సాయంత్రం ఒక కర్ర సహాయముతో సవ్య దిశలో తిప్పడం జరుగుతుంది నాలుగు రోజుల తర్వాత పంటకు వారించుకోవడం జరుగుతుంది.ఈ ఈ కార్యక్ర మంలో మాస్టర్ ట్రైన భాస్కర్ రెడ్డి సి డి ఐ సుభాని, ఐ సి ఆర్ పి ప్రవీణ,లక్ష్మీదేవి, జలత, రైతులు మల్లేశ్వరి, నాగేశ్వరమ్మ, అశోకు, సాయి పాల్గొన్నారు.

# లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్ లో 16 మంది విద్యార్థులు ప్రతిభ

### కడప - అన్నమయ్య జిల్లాల నుంచి కర్నూల్ జోనల్ లెవెల్ సైన్స్ కు ఎంపిక..

### ప్రిన్సిపాల్ మాధవి లత..




కడప మేజర్‌న్యూస్ : కడప అన్నమయ్య జిల్లాలలోని గురు కుల విద్యార్థులు కడప నగరంలోని చిన్న చౌక్ డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ గురుకుల పాఠశాలలో లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్ లో 169 మంది విద్యార్థిని విద్యార్థులు పాటీస్పేట్ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్స్ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు 16 మంది విద్యార్థులను ఎంపిక చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి, డి సి ఓ బ్రహ్మయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిస్టిక్ లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు పాల్గొ ని డిస్టిక్ లెవెల్ నుంచి కర్నూల్ జిల్లా నందు జరగబోయే జోనల్ లెవె ల్ సైన్స్ ఎగ్జిబిషన్ లో 16 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపా రు, ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు, ఈ కార్యక్రమంలో చిన్న చౌక్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ మాధవి లత, కడప అన్నమయ్య జిల్లాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

### సచివాలయాలలో పలు రికార్డులు పరిశీలన




చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమమును పర్యవేక్షించారు.సచివాలయ సం క్షేమ సహాయకుడితో కలసి విద్యార్థులకు భోజనమును వడ్డించారు. మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలసి భోజనం చేసి మధ్యాహ్నం పథకం అమలులో నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం ఆయన గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది రిజిస్టరులను,హాజరు పట్టికను పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు అంశాలపైన తగు సూచనలు ఇచ్చారు.అనంతరం రామనపల్లిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో పరిశుభ్రత పైన ప్రత్యేక దృష్టి సాధించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు.అంతేకాకుండా ముండ్లపల్లి,గుర్రంపాడులోని సచివాలయ,పాఠశాలను, నజీర్ బేగ్ పల్లిలోని గోకులం షెడ్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, కార్యదర్శులు గురువేశ్వరరావు,సుబ్రహ్మణ్యం, స్థానికులు తదితరులు ఉన్నారు.

# జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, ఫ్రైడే డ్రైడే

కలసపాడు, మేజర్ న్యూస్: బి. కోడూరు గ్రామములో, ఫ్రైడే డ్రైడే, కార్యక్రమాన్ని, స్థానిక వైద్యులు, డాక్టర్, వినీత్ కుమార్ రాజు, డాక్టర్, ఏ ఉదయ కుమార్ రాజు. ,టి నరసింహారెడ్డి, సబ్ - యూనిట్ ఆఫీసర్,పాల్గొని దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ, దో మల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలి య చేయడం జరిగింది. బి కోడూరు సచివాలయం,పరిధిలోని గృహాల ను సందర్శించి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల చేత ఫీవర్, లార్వా, సర్వే చేయించి, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని, టి. నరసింహా రెడ్డి, పోరు మామి ళ్ల సబ్ యూనిట్ ఆఫీసర్, పరిశీలించారు. దోమల ద్వారా వచ్చు జ్వరా లు, ముఖ్యంగా, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మె దడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదల గునవి రాకుండా ఉండా లంటే, ముందు దోమలను మనందరమూ కలసి కృషి చేస్తేనే నియం త్రణ చేయగలమని ప్రతి కుటుంభం ప్రతి శుక్రవారం, ఫ్రై డే, డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్డు,లార్వా, ప్యూపా,దశలోనే చంపి వేయ గలుగుతామని, టి నరసింహారెడ్డి, ప్రజలకు తెలిపారు. ప్రజలను ఉద్దే శించి ఆయన మాట్లాడుతూ ప్రతివక్కరు దోమ తెరలు వాడుకోవాలని, దోమ కాటుకు గురి అయ్యి,వచ్చే జ్వరాలవల్ల డాక్టర్స్,, ప్రైవేట్ హాస్పి టల్స్‌కు పోయి, లక్షలు, ఖర్చులు పెట్టుకోవద్దని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మరియూ మందులు ఉచితమని, ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించుకోవాలని,



పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి వక్కరు పాటించాల ని తెలియచేసారు, తదుపరి,గ్రామములో , లార్వా బ్రీడింగ్ ప్లేసెస్ గుర్తించి, అబేటేట్ మందును ఆశా కార్యకర్తల చేత పిచికారీ చేయించ డం జరిగింది. తదుపరి నరసింహా రెడ్డి ప్రజలకు దోమల ద్వారా వచ్చు జ్వరాల గురించి, సీజనల్ వ్యాధుల గురించి,లార్వాలను పట్టుకొని చూపించి, ఫ్రిజ్ వెనుజ ప్రక్క బౌల్ ల్లో ఉన్నటు వంటి లార్వాలను ప్రజ లకు చూపించి వాటి యొక్క యదుగదలను,అభివృద్ధి దశలను,గ్రూప్ మీటింగ్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమములో, సీ హెచ్ ఓ నాగమని, హెల్త్ సూపెర్వైసర్, జాన్ విలియం, విజయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్, రామతీర్థం, నాగేశ్వర రావు, ల్యాబ్ టెక్నీషియన్, చంద్ర శేఖర్, , వెంకటేశ్వర్లు, స్టాఫ్‌నర్స్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.